AGCVAA 247700

# హిందుజా లేలాండ్ ఫైనాన్స్

## ఋణ ఒప్పందం

దరఖాస్తుదారు పేరు: ______________________

(కాంట్రాక్ట్) ఒప్పందం సంఖ్య: ______________________

**హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**

కార్పోరేట్ కార్యాలయం: నెం.27ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032

రిజిష్టర్డు కార్యాలయం : 1, సర్దార్‌పటేల్ రోడ్, గిండీ, చెన్నై - 600032

హిందుజా గ్రూప్

# ఒప్పందం మరియు ముందు (భవిష్యత్తు) తేదీ చెక్కుల తనిఖీ జాబితా

| | స్వభావం | తనిఖీ చేసిన వారు లేదా అధికారి | | |
|---|---|---|---|---|
| | | ప్రొడక్ట్ (ఉత్పాదన) ఎగ్జిక్యూటివ్ లేదా అధికారి | క్రెడిట్ లేదా పరపతి అధికారి లేదా అడ్మినిస్ట్రేటర్ | కేంద్ర విభాగం |
| 1 | **ఒప్పందం**<br>**స్టాంపింగ్ : లేదా ముద్రవేయటం**<br>ఎ) స్టాంపింగ్ లేదా ముద్రవేసే తేదీ అనేది ఒప్పందం తేదీ మరయు ఇన్వాయిస్ తేదీకి ముందుదై వుండాలి | | | |
| | బి) తగిన స్టాంపు విలువ రూ_____________________గా ముద్ర లేదా సంతకం చేయడమైంది | | | |
| 2 | **ఒప్పందం**<br>ఎ) దరఖాస్తు ఫారంపై ఫోటోలు అంటించిన రుణగ్రహీత మరియు హామీ దార్లు ఒప్పందంపై సంతకం చేయడమైంది. | | లభ్యంకాలేదు | లభ్యంకాలేదు |
| | బి) ఋణగ్రహీత మరియు హామీదారు సంతకాలు ధృవీకరించిన వారి సంతకాలను సరిపోలివున్నాయి. | | | |
| | సి) ఋణం తీసుకున్న వ్యక్తి / హామీదారు నా ఎదుట ఒప్పందంపై సంతకాలు చేశారు. (మినహాయింపులను నిర్ధిష్టంగా రాయాలి) | | లభ్యంకాలేదు | లభ్యంకాలేదు |
| | డి) ఋణం తీసుకున్న వ్యక్తి లేదా ఋణగ్రహీత/హామీదారు సంతకాలను ఒప్పందంలో నిర్దిష్టంగా పేర్కొన్న చోట తీసుకోవడమైంది | | | |
| | ఇ) ఒప్పందం షెడ్యూలులో వివరాలన్నీ నింపి సంతకం చేసి, ఒప్పందానికి జతపరచడమైంది | | | |
| | ఇఫ్) ఋణగ్రహీత / హామీదారు డిమాండు ప్రామిసరీ నోటులో రెవిన్యూ స్టాంపుపై సంతకం చేశారు. రెవిన్యూ సా ంటపు విలువ రూ. 1 | | | |
| | జి) ఒప్పందంలో పేర్కొన్న ఇన్వాయిస్ ఋణగ్రహీత సంతకం చేసిన ప్రతిని జత చేయడమైంది. | | | |
| 3 | **సాక్షులు:** ఒప్పందంలోని సమాచారం మేరకు తగిన గుర్తింపు లేదా గుర్తుల ఆధారంగా సాక్షుల సంతకాలు సేకరించడమైంది. ఖాతాదారు తరపున సంతకం చేసే సాక్షి లేదా వ్యక్తి ఆయనకు తెలిసిన వాడైవుండాలి లేదా వాహనం అందజేసేటపుడు డీలర్‌షిప్ సంస్థలో పనిచేసే ఉద్యోగి అయివుండాలి. | | | |

| | | | | |
|---|---|---|---|---|
| | **పిడిసి – ముందు (భవిష్యత్) తేదీలతో సొమ్ము చెల్లింపు చెక్కులు:**<br>ఎ) సొమ్ము తీసుకునే లేదా వసూలు చేసుకునే అంటే “హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్” కంపెనీ పేరును చెక్కుపై సరిగా రాశారా లేదా అని తనిఖీ చేయాలి. | | | |
| | బి) బ్యాంకు శాఖ పేరు మరియు చిరునామా సరిగా, స్పష్టంగా ఉందా లేదా (అని పరిశీలించాలి) | | | |
| | సి) కంపెనీకి అందించిన బ్యాంకు స్టేట్‌మెంట్‌కు సంబంధించిన అదే ఖాతా నుండే ముందు చెల్లింపు తేదీల చెక్కులను తీసుకున్నారా? లేదా | | | |
| | డి) పిడిసి (ముందు చెల్లింపు తేదీ చెక్కులు) పై తేదీ సరిగ్గా రాశారా లేదా | | | |
| | ఇ) చెక్కులపై అంకెలు, పదాలు సరిగ్గా రాశారా లేదా | | | |
| | ఎఫ్) పిడిసి (ముందు తేదీల చెల్లింపు చెక్కు) లపై ఋణగ్రహీత సరిగ్గా సంతకం చేశారా లేదా | | | |
| | జి) ఖాతాదారుకు (అకౌంట్ పేయీకి) మాత్రమే అని చెక్కలపై క్రాస్ చేశారా లేదా | | | |
| | హెచ్) ఒప్పందం కాలం మొత్తానికి ముందు చెల్లింపు తేదీల చెక్కులు (పిడిసి) తీసుకున్నారా లేదా | | | |
| | ఐ) కొంత కాలానికి మాత్రమే పిడిసిలు తీసుకుని వుంటే అందుకు రూ. 500 చారీ ఝలు వసూలు చేశారా లేదా? మిగతా బాకీ మొత్తానికి గాను పిడిసిల కోసం ఋణగ్రహీత నుండి మామీపత్రాన్ని తీసుకున్నారా లేదా | | | |
| | జె) పిడిసిలపై సంతకం ఋణగ్రహీత / హామీదారు ఒప్పందం / దరఖాస్తుపై చేసిన సంతకాలతో సరిపోలి వున్నదా లేదా | | | |
| | కె) చెక్కులపై రాసిన మొత్తాలు దరఖాస్తు / వర్క్‌షీట్ / ఒప్పందాలలో పేర్కొన్న ఇఎంఐలతో సరిపోలి వున్నాయా లేదా | | | |
| | ఎల్) (హామీదారు చెక్కులు మినహా) 3వ పార్టీ చెక్కులను పిడిసి చెక్కులుగా అంగీకరించరాదు. | | | |

| | పేరు | కోడ్ | సంతకం | స్థలం | తేదీ |
|---|---|---|---|---|---|
| ఉత్పాదన (ప్రొడక్ట్) అధికారి | | | | | |
| పరపతి సంస్థ అధికారి (క్రెడిట్ అడ్మినిస్ట్రేటర్) | | | | | |
| కేంద్ర విభాగం | | | | | |

**హిందుజా లేలాండ్ ఫైనాన్స్**

తేదీ:____________________

ప్రియమైన అయ్యలారా, అమ్మలారా.

____________________ పూచీ / సెక్యూరిటీ తీసుకుని ____________________ ఋణం కొరకు ____________________ తేదీన మీరు సమర్పించిన దరఖాస్తు గురించి ఈ క్రింద పేర్కొన్న ప్రధాన షరతుల ప్రకారం మీకు సూత్రరీత్యా రూ____________________ ఋణం మంజూరు చేశామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

| | | |
|---|---|---|
| 1 | ఋణం తిరిగి చెల్లింపు వ్యవది | ...................... నెలలు |
| 2 | వడ్డీరేటు (ఖాతాదారు ఐఆర్ఆర్) | ఏడాదికి......................% వడ్డీ<br>(నెలవారీ తిరిగి లెక్కించినది)<br>ఏడాది ......................% వార్షిక లెక్క |
| 3 | వాయిదాల సంఖ్య | ...................... |
| 4 | మొదట వాయిదా చెల్లించాల్సిన తేదీ / గడువు | తక్షణం / ...................... రోజుల తర్వాత |
| 5 | ప్రీడిస్బర్స్‌మెంట్ చార్జీలు<br>ఎ) స్టాంపు సుంకం రూ. | రూ. |
| | బి) డాక్యుమెంట్ చార్జీలు | రూ. |
| 6 | ఇతర సర్వీసు చార్జీలు | రూ. |

వర్తించే అన్ని చార్జీలు సేవా పన్నుతో కలిపి మా సేవా పన్ను రిజిస్ట్రేషన్ సంఖ్య AACCH1807PSD001

ఈ లేఖతో బాటు జత చేసిన షరతులు / నిబంధనలు (అవి లేఖలో అంతర్భాగం) గమనించవలసిందిగా కోరుతున్నాము. ఇందువెంట జతచేసిన షరతులు / నిబంధనలకు లోబడే ఋణం మంజూరైంది. అవసరమైతే ఋణం మంజూరుకు మీరు అదనపు పత్రాలు సమర్పించాల్సి వుంటుంది.

**ఈ పై షరతులు / నిబంధనలన్నీ ఈ కింద పేర్కొన్న తేదీ నుండి 10 రోజుల వరకు మాత్రమే వర్తిస్తాయి.**

ఈ లేఖ నకలుపై సంతకం చేసి పంపడం ద్వారా మీ ఆమోదాన్ని తెలియజేయండి.

ఋణం కోసం మా సంస్థను ఎంపిక చేసుకున్నందుకు మరోసారి మీకు ధన్యవాదాలు

మీ విశ్వాసి

ఈ లేఖ ప్రతితో స్వీకరించామని, ఋణ ఒప్పందం విషయములు / నిబంధనలు అందాయని ధృవీకరిస్తున్నాము.

**హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**

.............................. ..............................

**అధికృత సంతకం దారు** **ఋణగ్రహీత** **హామీదారు**

**హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**

27ఎ, డెవలప్డ్ ప్లాట్స్, సౌత్‌ఫేస్, సిడ్కో ఇండస్ట్రియల్ ఎస్టేట్
గిండీ, చెన్నై – 600032

## షెడ్యూలు - 1ఎ

| క్ర.సంఖ్య | వివరం/వర్ణన | ఛార్జీలు వర్తించే ఛార్జీలన్నీ సేవపన్నుతో కలిపి సేవాపన్ను రిజిస్ట్రేషన్ సంఖ్య : ఎఎసిసిహెచ్1807 పిఎస్‌డి 001 |
|---|---|---|
| 1 | చెక్కు వసూలు చార్జీలు | రూ: |
| 2 | పోస్ట్‌డేటెడ్ కాని / ఇసిఎస్‌లేని వాటి కలెక్షన్ చార్జీలు | ఋణదాత / బ్యాంకర్ విధించే చార్జీలు ఒక్కోవాయిదాకు కనీసం రూ.200 |
| 3 | చెక్కు / ఇసిఎస్ తిరస్కరణ చార్జీలు | ఋణదాత / బ్యాంకర్ విధించే చార్జీలు ప్రతిచెక్కు తిరస్కారానికి కనీసం రూ.250 |
| 4 | అసైన్‌మెంటు - డాక్యుమెంట్‌చార్జీలు<br>అసైన్‌మెంట్‌కొరకు ప్రాసెసింగ్ ఫీజు | రూ. 750<br>అసైన్‌మెంటు సమయంలో బకాయి వున్న మొత్తంపై 1శాతం |
| 5 | **రీపొసెసన్: తిరిగిస్వాధీనం**<br>ఆస్తులను తిరిగిస్వాధీనం చేసుకునే విషయంలో, వాస్తవంగా ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికైన ఖర్చులు / ఆస్తుల స్వాధీనం, తిరిగి ఆసుప్తలను స్వాధీనం చేసుకోవడానికి ఏజెంట్‌కు చెల్లించిన / చెల్లించాల్సిన మొత్తాలు<br>ఎ) స్టాపింగ్ చార్జీలు (ఒకసారికి) | |
| | కార్లు | రూ. |
| | తేలిక వాణిజ్య వాహనాలు | రూ. |
| | 3 చక్రాల వాహనాలు | రూ. |
| | వాణిజ్య వాహనాలు | రూ. |
| | యంత్రాలు | రూ. |
| | బి) రీపొసెసన్ చార్జీలు (ఒక్కసారికి) | |
| | కార్లు | రూ. } + వాస్తవంగా అయినవి |
| | తేలిక వాణిజ్య వాహనాలు | రూ. |
| | 3 చక్రాల వాహనాలు | రూ. |
| | వాణిజ్య వాహనాలు | రూ. |
| | యంత్రాలు | రూ. |
| | సి) ప్యాకింగ్ చార్జీలు | |
| | కార్లు | రూ. |
| | తేలిక వాణిజ్య వాహనాలు | రూ. |
| | 3 చక్రాల వాహనాలు | రూ. |
| | వాణిజ్య వాహనాలు | రూ. |
| | యంత్రాలు | రూ. |
| 6. | నెలకు ప్రయాణ ఖర్చులు - నెలలో రెండోవిజిట్ | రూ........................ ప్రతి సందర్శనకు |
| 7. | టెర్మినేషన్ పత్రాల నకలు జారీ చార్జీలు | రూ. |
| 8. | నగదు జారీ చార్జీలు | రూ. 2వేల వరకు ఏమీ లేదు, రూ. 2000 నుండి రూ10000 వరకు రూ.10, రూ.10001 నుండి 50 వేల వరకు రూ.20, రూ.50001 నుండి లక్ష వరకు రూ.50, రూ.లక్షపై బడి లక్షకు రూ.100, గరిష్ఠంగా రూ.10,000 |
| 9. | అప్పుతీసుకున్న వ్యక్తి అభ్యర్ధన మేరకు వాయిదాలు / కంతులలో మార్పులు మరియు రీషెడ్యూలు కొరకు చార్జీలు | ప్రస్తుతానికేమీ లేవు. |
| 10. | రెండోసారి ఖాతావివరాల వెల్లడి చార్జీలు | ప్రస్తుతానికేమీ లేవు |
| 11. | ఆర్డీవోకు నిరభ్యంతర పత్రం జారీకి | ప్రస్తుతానికేమీ లేవు |
| 12. | చెక్కుల స్వాపింగ్ చార్జీలు (ఒక్కసారి) | రూ.250 |
| 13. | ఋణగ్రహీత అభ్యర్ధనపై ఋణ ఒప్పందం నిబంధనల మార్పిడి (ఒక్కసారికి) | ప్రస్తుతానికేమీలేవు |
| 14. | ఋణగ్రహీత అభ్యర్ధనపై ఇన్వాయిస్ ప్రతి జారీ చార్జీలు | ప్రస్తుతానికేమీలేవు |
| 15. | అప్పు తీసుకున్న వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీకి మరియు వాహనం సమకూర్చుకోకముందు లావాదేవీకి సంబంధించి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లో తనఖా / వాయిదా కొనుగోలు ఆమోదం చేర్చడానికి | ప్రస్తుతానికేమీలేవు |

**హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు**

అధికృత సంతకందారు ఋణగ్రహీత హామీదారు

# హిందుజా లేలాండ్ ఫైనాన్స్

తేదీ:____________________

ప్రియమైన అయ్యలారా, అమ్మలారా.

____________________ పూచీ / సెక్యూరిటీ తీసుకుని ____________________ ఋణం కొరకు ____________________ తేదీన మీరు సమర్పించిన దరఖాస్తు గురించి ఈ క్రింద పేర్కొన్న ప్రధాన షరతుల ప్రకారం మీకు సూత్రరీత్యా రూ____________________ ఋణం మంజూరు చేశామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

| | | |
|---|---|---|
| 1 | ఋణం తిరిగి చెల్లింపు వ్యవధి | ...................... నెలలు |
| 2 | వడ్డీరేటు (ఖాతాదారు ఐఆర్ఆర్) | ఏడాదికి......................% వడ్డీ<br>(నెలవారీ తిరిగి లెక్కించినది)<br>ఏడాది ......................% వార్షిక లెక్క |
| 3 | వాయిదాల సంఖ్య | ...................... |
| 4 | మొదట వాయిదా చెల్లించాల్సిన తేదీ / గడువు | తక్షణం / ...................... రోజుల తర్వాత |
| 5 | ప్రీడిస్బర్స్‌మెంట్ చార్జీలు<br>ఎ) స్టాంపు సుంకం రూ. | రూ. |
| | బి) డాక్యుమెంట్ చార్జీలు | రూ. |
| 6 | ఇతర సర్వీసు చార్జీలు | రూ. |

వర్తించే అన్ని చార్జీలు సేవా పన్నుతో కలిపి మా సేవా పన్ను రిజిస్ట్రేషన్ సంఖ్య AACCH1807PSD001

ఈ లేఖతో బాటు జత చేసిన షరతులు / నిబంధనలు (అవి లేఖలో అంతర్భాగం) గమనించవలసిందిగా కోరుతున్నాము. ఇందువెంట జతచేసిన షరతులు / నిబంధనలకు లోబడే ఋణం మంజూరైంది. అవసరమైతే ఋణం మంజూరుకు మీరు అదనపు పత్రాలు సమర్పించాల్సి వుంటుంది.

**ఈ పై షరతులు / నిబంధనలన్నీ ఈ కింద పేర్కొన్న తేదీ నుండి 10 రోజుల వరకు మాత్రమే వర్తిస్తాయి.**

ఈ లేఖ నకలుపై సంతకం చేసి పంపడం ద్వారా మీ ఆమోదాన్ని తెలియజేయండి.

ఋణం కోసం మా సంస్థను ఎంపిక చేసుకున్నందుకు మరోసారి మీకు ధన్యవాదాలు

మీ విశ్వాసి

ఈ లేఖ ప్రతితో స్వీకరించామని, ఋణ ఒప్పందం విషయములు / నిబంధనలు అందాయని ధృవీకరిస్తున్నాము.

**హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**

................................ ................................

**అధికృత సంతకం దారు** **ఋణగ్రహీత** **హామీదారు**

**హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**
27ఎ, డెవలప్డ్ ప్లాట్స్, సౌత్‌ఫేస్, సిడ్కో ఇండస్ట్రియల్ ఎస్టేట్
గిండీ, చెన్నై – 600032

## షెడ్యూలు – 1ఎ

| క్ర.సంఖ్య | వివరం/వర్ణన | ఛార్జీలు వర్తించే ఛార్జీలన్నీ సేవపన్నుతో కలిపి సేవాపన్ను రిజిస్ట్రేషన్ సంఖ్య : ఎఎసిసిహెచ్1807 పిఎస్‌డి 001 |
|---|---|---|
| 1 | చెక్కు వసూలు చార్జీలు | రూ: |
| 2 | పోస్ట్‌డేటెడ్ కాని / ఇసిఎస్‌లేని వాటి కలెక్షన్ చార్జీలు | ఋణదాత / బ్యాంకర్ విధించే చార్జీలు ఒక్కోవాయిదాకు కనీసం రూ.200 |
| 3 | చెక్కు / ఇసిఎస్ తిరస్కరణ చార్జీలు | ఋణదాత / బ్యాంకర్ విధించే చార్జీలు ప్రతిచెక్కు తిరస్కారానికి కనీసం రూ.250 |
| 4 | అసైన్‌మెంటు – డాక్యుమెంట్‌చార్జీలు<br>అసైన్‌మెంట్‌కొరకు ప్రాసెసింగ్ ఫీజు | రూ. 750<br>అసైన్‌మెంటు సమయంలో బకాయి వున్న మొత్తంపై 1శాతం |
| 5 | **రీపొసెసన్: తిరిగిస్వాధీనం**<br>ఆస్తులను తిరిగిస్వాధీనం చేసుకునే విషయంలో, వాస్తవంగా ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికైన ఖర్చులు / ఆస్తుల స్వాధీనం, తిరిగి ఆసుప్తులను స్వాధీనం చేసుకోవడానికి ఏజెంట్‌కు చెల్లించిన / చెల్లించాల్సిన మొత్తాలు<br>ఎ) స్టాపింగ్ చార్జీలు (ఒకసారికి)<br>కార్లు<br>తేలిక వాణిజ్య వాహనాలు<br>3 చక్రాల వాహనాలు<br>వాణిజ్య వాహనాలు<br>యంత్రాలు<br>బి) రీపొసెసన్ చార్జీలు (ఒక్కసారికి)<br>కార్లు<br>తేలిక వాణిజ్య వాహనాలు<br>3 చక్రాల వాహనాలు<br>వాణిజ్య వాహనాలు<br>యంత్రాలు<br>సి) ప్యాకింగ్ చార్జీలు<br>కార్లు<br>తేలిక వాణిజ్య వాహనాలు<br>3 చక్రాల వాహనాలు<br>వాణిజ్య వాహనాలు<br>యంత్రాలు | <br><br><br>రూ.<br>రూ.<br>రూ.<br>రూ.<br>రూ.<br><br>రూ.<br>రూ.<br>రూ.<br>రూ.<br>రూ.<br><br>రూ.<br>రూ.<br>రూ.<br>రూ.<br>రూ.<br>} + వాస్తవంగా అయినవి |
| 6. | నెలకు ప్రయాణ ఖర్చులు – నెలలో రెండోవిజిట్ | రూ........................ ప్రతి సందర్శనకు |
| 7. | టెర్మినేషన్ పత్రాల నకలు జారీ చార్జీలు | రూ. |
| 8. | నగదు జారీ చార్జీలు | రూ. 2వేల వరకు ఏమీ లేదు, రూ. 2000 నుండి రూ10000 వరకు రూ.10, రూ.10001 నుండి 50 వేల వరకు రూ.20, రూ.50001 నుండి లక్ష వరకు రూ.50, రూ.లక్షపై బడి లక్షకు రూ.100, గరిష్ఠంగా రూ.10,000 |
| 9. | అప్పుతీసుకున్న వ్యక్తి అభ్యర్థన మేరకు వాయిదాలు / కంతులలో మార్పులు మరియు రీషెడ్యూలు కొరకు చార్జీలు | ప్రస్తుతానికేమీ లేవు. |
| 10. | రెండోసారి ఖాతావివరాల వెల్లడి చార్జీలు | ప్రస్తుతానికేమీ లేవు |
| 11. | ఆర్డీవోకు నిరభ్యంతర పత్రం జారీకి | ప్రస్తుతానికేమీ లేవు |
| 12. | చెక్కుల స్వాపింగ్ చార్జీలు (ఒక్కసారి) | రూ.250 |
| 13. | ఋణగ్రహీత అభ్యర్థనపై ఋణ ఒప్పందం నిబంధనల మార్పిడి (ఒక్కసారికి) | ప్రస్తుతానికేమీలేవు |
| 14. | ఋణగ్రహీత అభ్యర్థనపై ఇన్వాయిస్ ప్రతి జారీ చార్జీలు | ప్రస్తుతానికేమీలేవు |
| 15. | అప్పు తీసుకున్న వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీకి మరియు వాహనం సమకూర్చుకోకముందు లావాదేవీకి సంబంధించి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లో తనఖా / వాయిదా కొనుగోలు ఆమోదం చేర్చడానికి | ప్రస్తుతానికేమీలేవు |

**హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు**

అధికృత సంతకందారు　　　　ఋణగ్రహీత　　　　హామీదారు

# ఒప్పందం 1

ఏ దశలో అయినా వాయిదాలను / కంతులను తప్పుగా లెక్కించినట్లు కనుగొనడంతో సహా వాయిదా మొత్తాన్ని, దానిపై వడ్డీని మళ్ళీ లెక్కించేందుకు ఋణదాత హక్కుకు భంగంలేని రీతిలో వాయిదా మొత్తాన్ని నిర్ధారించడం జరుగుతుంది. 2వ షెడ్యూలులో పేర్కొన్న విధంగా వాయిదా మొత్తాలను చెల్లించాల్సి వుంటుంది.

బి) కాలమే / సమయమే ఈ ఒప్పందం ముఖ్యసారాంశమని ఋణగ్రహీత అంగీకరిస్తున్నాడు / సమ్మతిస్తున్నాడు.

సి) ఉత్పత్తిదారు / డీలర్లు ఋణగ్రహీతకు ఆస్తి పంపిణీ చేశాడా లేదా అనే అంశంతో సంబంధం లేకుండా లేదా ఋణగ్రహీత డీలర్ / ఉత్పత్తిఆరుడు ఎలాంటి వివాదాలు, నిరసనలు, ఫిర్యాదులు, సమస్యలు కలిగివున్నా, ఆస్తిపంపిణీకి సంబంధించి లేదా ఆస్తి గురించే ఋణగ్రహీతకు సమస్య వున్నాసరే, అలాంటి వివాదాలతో నిమిత్తం లేకుండా వాయిదాల చెల్లింపు ప్రారంభమై, కొనసాగుతుంది.

డి) నిర్ణీత తేదీలోగా క్రమం తప్పకుండా తన వాయిదా మొత్తాన్ని చెలి ంచాలని ఋణగ్రహీతకు ఎలాంటి నోటీసు, సమాచారం లేదా గుర్తు చేయడం జరగదు. వాయిదా మొత్తాన్ని సత్వరమే, నిర్ణీత తేదీలోగా చెల్లించవలసిన పూర్తి బాధ్యత ఋణగ్రహీతదే / అప్పుతీసుకున్నవారిదే.

ఇ) ఈ ఒప్పందం ప్రకారం / ప్రస్తుతం అమలులో వున్న చట్టాల ప్రకారం ఋణదాతకు గల హక్కులు, పరిహారం కోరే హక్కులకు భంగం కలుగని విధంగా, ఈ ఒప్పందం మేరకు ఋణం / అప్పు తీసుకున్న వారు ఋణదాతకు వాయిదా చెల్లింపులో జాప్యం చేస్తే మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా అంతవరకు బకాయి వున్న మొత్తంపై అదనపు వడ్డీ వసూలు చేసే హక్కు ఋణదాతకు వుంది. ఋణం, వడ్డీ, తదితర చర్జీలకు ఇది వర్తిస్తుంది. పైన పేర్కొన్న అదనపు చార్జీల హక్కులు అంశం, ఋణం మంజూరుకు, ఋణం వాయిదాకు విధిగా పాటించే బాధ్యతకు ఎలాంటి విఘాతం కల్గించదు.

ఎఫ్) చెల్లించవలసిన వాయిదా బకాయి మొత్తం లేదా వడ్డీ లెక్కింపుపై వివాదం లేవదీసిన ఋణగ్రహీతలకు వాయిదా మొత్తాన్ని నిలిపి వేసే హక్కుండదు.

# ఒప్పందం 2

**2.10: వాయిదా చెల్లింపు పద్ధతి**

ఎ) ఈ కింద పేర్కొన్న షరతులు మరియు నిబంధనలకు లోబడి కార్లు, జీపులకు సంబంధించిన వాయిదాలను (పోస్ట్‌డేటెడ్) ముందుచెల్లింపు తేదీలతో చెక్కులు, ఇసిఎస్ ద్వారా చెల్లించవచ్చు. ఇతర వాహనాలకు సంబంధించి (పోస్ట్‌డేటెడ్)ముందుతేదీలు వేసిన చెక్కులను, లేదా ఇసిఎస్, లేదా డిమాండ్ డ్రాఫ్టులు లేదా ఋణగ్రహీత స్వయంగా నగదును, రెండో షెడ్యూలులో పేర్కొన్న తేదీలలో ఆస్తి పంపిణీ చేసినా / డెలివరీ లేకపోయినా చెల్లించాల్సిందే. రుణాలను తిరిగి చెల్లించే కాలవ్యవధికి తాను ఖచ్చితంగా కట్టుబడి వుండటమే రుణం మంజూరుకు అవసరమైన నిబంధన అని ఋణగ్రహీత ధృవీకరిస్తున్నాడు / గుర్తిస్తున్నాడు.

బి) (పోస్ట్‌డేటెడ్) ముందు తేదీ వేసిన చెక్కులు మరియు తాను ఇచ్చిన బీమా ప్రీమియం చెక్కులను బ్యాంకులలో సమర్పించే తేదీల గురించి ఋణదాత ఋణగ్రహీతకు ఎలాంటి నోటీసు / రిమైండర్ / గుర్తుచేసే సమాచారం ఇవ్వరు.

సి) అధికరణం 2.10(ఎ) ప్రకారం ఋణగ్రహీత ఋణదాతకు ఇచ్చిన చెక్కులు / అన్ని చెక్కులు

1) ఋణదాతవద్ద పోగొట్టుకున్నా, చిరిగిపోయినా, ధ్వంసమైనా లేదా పొరబాటున కన్పించకపోయినా లేదా

2) ఋణగ్రహీత మరణించడం, దివాలాతీయడం, పిచ్చివాడవడం, సంతకం చేసిన వ్యక్తి / వ్యక్తులు చెక్కు జారీ చేసే హక్కుకోల్పోవడం వల్ల లేదా జారీ అయిన బ్యాంకులిక్విడేషన్, మారటోరియం వంటి సందర్భాల్లో చెక్కులు నగదుకు మార్చుకునే వీలులేనపుడు, లేదా ఋణదాత అధీనంలో వున్న చెక్కు పోగొట్టుకోవడం, పాడవడం లేదా కన్పించనపుడు సమాచారం ఋణగ్రహీతకు తెలిసినపుడు, అలాంటి చెక్కుల స్థానే 2.10(సి) (1)లో పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా చెక్కులు నగదు మర్చుకునే వీలు లేనపుడు ఋణగ్రహీత ఋణదాతకు అంగీకారయోగ్యకరమైన రీతిలో వారి ఆమోదంతో ఋణాలు తిరిగి చెల్లించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి వుంటుంది.

డి) ఋణదాత ఏ కారణంవల్ల అయినా నిర్ణీత తేదీలలో నగదుగా మార్చుకోవడానికి చెక్కులను సమర్పించకపోయినా ఋణాలు తిరగి చెల్లించాల్సిన బాధ్యత తగ్గదని ఋణగ్రహీత అవగాహన చేసుకుని అందుకు ఇందుమూలంగా సమ్మతి తెలియజేస్తున్నాడు. ఋణగ్రహీత ఋణదాతకు ఇప్పటికే ఇచ్చిన, లేదా ఇవ్వనున్న వాటిని నగదుగా మార్చుకోవడంలో జాప్యం, అలసత్వం లేదా నిర్లక్ష్యం వంటివి జరిగినా కారణం ఏదైనా సరే అందుకు ఋణదాత ఏ విధంగానూ బాధ్యులకారు.

ఇ) ఈ ఒప్పందం లేదా ప్రస్తుతం అమలులో వున్న చట్టనిబంధనల మేరకు హక్కులు, పరిహారాలకు భంగంకలుగని రీతిలో ముందు తేదీ వేసిన చెక్కులను నగదుగా మార్చుకోవడానికి బ్యాంకులలో సమర్పించినపుడు నగదు లేదనే కారణంగా చెక్కులను తిరస్కరిస్తే మొదట షెడ్యూలులో పేర్కొన్న విధంగా ఋణగ్రహీత ఫ్లాట్ ఛార్జీలను చెల్లించవలసి వుంటుంది. రెండోసారి చెక్కు తిరస్కరణకు గురైతే మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా అలాంటి చెక్కుపై అదనపు ఛార్జీలు విధిస్తారు. ముందుతేదీలు వేసిన చెక్కులు నగదు చెల్లించకుండా తిరస్కరణకు గురైతే (మొదట, 2వసారి బ్యాంకులో సమర్పించిన సందర్భాఆల్లో) ఎంత మొత్తం, అదనంగా వసూలు చేయాలో మొదటి షెడ్యూలులో పొందుపరచడం జరిగింది. నెగోషియబుల్ ఇన్స్‌ట్రుమెంట్స్ చట్టం 1881, సవరణ జరిగి, ప్రస్తుతం అమలులో వున్న నిబంధనల మేరకు ఋణదాత ఇతర హక్కులకు భంగం కలగని రీతిలో ఈ ఒప్పందం మేరకు ఋణదాత చెక్కు నిరాదరణకు గురైనపుడు అదనపు చార్జీలు విధిస్తారు.

ఎఫ్) ముందు తేదీ వేసిన చెక్కుల రూపంలో వాయిదాల చెల్లింపు జరగనపుడు మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా ఆయా కాలాల్లో ఋణగ్రహీత విచక్షణ మేరకు మార్పు చేసిన రీతిలో ఋణగ్రహీత ఫ్లాట్ ఛార్జీలను చెల్లించాల్సి వుంటుంది.

జి) బయటి ప్రాంతాలనుండి చెక్కుల ద్వారా వాయిదాల చెల్లింపులు జరిగేటపుడు మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా ఆయా కాలాల్లో ఋణదాత విచక్షణ మేరకు చేసే మార్పులను బట్టి ఋణగ్రహీత చార్జీలు చెల్లించవలసి వుంటుంది.

హెచ్) ఈ ఒప్పందం షెడ్యూలు 1 ఎ లో పేర్కొన్న విధంగా ఋణగ్రహీత ప్రయాణపు ఖర్చులు మరియు ఇతర చార్జీలను చెల్లించాల్సి వుంటుంది.

ఐ) మొదటి షెడ్యూలు, మరియు షెడ్యూలు1 ఎలో పేర్కొన్న చార్జీలు మారుతూ వుంటాయి. ఋణగ్రహీతకు ఆమార్పులు తెలియజేస్తారు. తెలియజేసిన తేదీనుండి మార్పు చేసిన / సవరించిన చార్జీలు చెల్లించేందుకు ఋణగ్రహీత అంగీకరిస్తున్నారను.

**2.11 వాయిదాల్లో మార్పులు - మార్పుల మేరకు వాయిదాలు :- (రీషెడ్యూలు)**

ఆయా పరిస్థితులను బట్టి వాయిదాలలో మార్పులు, రీషెడ్యూలు చేసే హక్కును ఋణదాత కలిగివుంటాడు. తన పూర్తివిచక్షణాధికారంతో, ఋణగ్రహీతకు ముందుగా సమాచారం తెలియజేసి, రెండో షెడ్యూలులో పేర్కొన్న అంశాలతో నిమిత్తం లేకుండా వాయిదాల చెల్లింపుల్లో మార్పులు, మర్పుతేదీల మేరకు వాయిదాల (రీషెడ్యూలు) గురించి ఋణదాత నిర్ణయిస్తారు.

**2.12 ఋణగ్రహీత ఋణ బాధ్యత సంయుక్తము మిరయు బహుళం:-**

ఈ ఒప్పందం నియమనిబంధనలు, అందులో పేర్కొన్న షరతులకు లోబడి ఋణగ్రహీత వాయిదాలను, వడ్డీతో చెల్లించే బాధ్యత కలిగి వుంటాడు. ఈ ఋణం లేదా ఇతర రుణాలకు సంబంధించి ఋణగ్రహీత, ఋణదాతతో కలిసి ఒప్పందం, ఇతర పత్రాలపై సంతకాలు చేయాల్సి వుంటుంది. ఋణగ్రహీత సమిష్టి, బహుళ ఋణ బాధ్యత కలిగి వుంటాడు. ఫలితంగా ఒప్పందంపై సంతకాలు చేసిన వారినుండి, పూచీదార్ల నుండి లేదా వారిలో ఏ ఒక్కరి నుండైన ఋణాల వాయిదాలను, వడ్డీ తదితర చార్జీలను వసూలు చేసే హక్కును ఋణదాత కలిగి వుంటాడు.

## అధికరణం 3 – భద్రత

3.1 ఈ కింద పేర్కొన్న నియనిబంధనలు, షరతులకు లోబడి ఋణదాత ఋణగ్రహీతకు ఋణసేకరణం కల్పించడానికి సమ్మతించారు. ఇందుకుగాను ఋణం తీసుకున్న ఆస్తిని, అన్ని అనుబంధ పరికరాలు, మార్పులు లేదా భవిష్యత్తులో చేసే మెరుగుదల, మార్పులు, చేర్పులతో కలిసి ఋణదాతకు తాకట్టు పెట్టడానికి అంగీకరిస్తున్నారు. మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా తీసుకున్న రుణానికి మార్పులు చేర్పులు చేసిన ఆస్తిని, (భవిష్యత్ వాటాలోనికి) తాకట్టుపెడుతున్నారు. ఇందుకు సంబంధించి ఋణగ్రహీత జతచేసిన అనుభంధంకే ఋణదాతకు సదరు ఆస్తిపై తిరుగులేని హక్కుత కల్పిస్తూ 'పవర్ఆఫ్అటార్నీ' పత్రంపై సంతకంచేశారు. ఈ ఆస్తిపై హక్కుకోసం ఋణదాతకు అవసరమైన అనుబంధపత్రాలు, తదితరాలును సంతకాలతో చేసి ఇవ్వడానికి ఋణగ్రహీత సమ్మతిస్తున్నారు.

3.2 ఈ ఒప్పందంపై సంతకం చేసిన వెంటనే లేదా ఆస్తి పంపిణీ / డెలివరీ ఏది ముందైతే అది తాకట్టు అమలవుతుంది.

3.3 అధికరణం 3.1లో ఋణగ్రహీత అంగీకరించిన లేదా కల్పించిన బాధ్యత అనేది పూచీగా అమలులో వుంటుంది. మంజూరు చేసిన లేదా చేయనున్న ఋణబకాయిలు పూర్తిగా చెల్లింపు జరిగే వరకు ఋణగ్రహీత క్రమేనా అన్ని ఫీజులు, వడ్డీలు, ఖర్చులు, వ్యయాలు ఋణదాతకు బకాయి వున్న డబ్బు పూర్తిగా చెల్లింపు జరిగేవరకు ఋణగ్రహీతపై ఈ ఋణ బాధ్యత అమలులో వుంటుంది.

3.4 ఈ ఒప్పందం మేరకు ఋణ గ్రహీత కల్పించిన / ఇచ్చిన పూచీ / భద్రత పూర్తయినట్లు ఋణదాత ధృవీకరించే వరకు అప్పు తీసుకున్న వారి ఋణ బాధ్యత కొనసాగుతుంది. దివాలా తీయడం ఋణదాతతో ఏర్పాటు, మానసికవైకల్యం, లేదా అంగవైకల్యం రద్దు/ముగింపు చేయడం స్వచ్ఛందంగా గానీ లేదా మరో విధంగా గానీ లేదా విలీనం / కలిసిపోవడం, పునర్నిర్మాణం, యాజమాన్యాన్ని మరొకరు తీసుకోవడం, రద్దు, జాతీయకరణ (ఆయాసందర్భాలను బట్టి) వంటివి జరిగినా ఋణగ్రహీత 'బాధ్యత'కు ఎలాంటి విఘాతం/ఆటంకం కలుగదు. బాధ్యత పూర్తయినట్లు కాదు.

3.5 ఆస్తిని డెలివరీ / పంపిణీ చేయకపోయినా, ఈ ఒప్పందంపై సంతకాలు జరిగి అమలులోకి వచ్చినపుడు ఋణగ్రహీత పేరుతో వాహనం రిజిష్టర్ కాకపోయినా, అలాటి సమయాలలో లభ్యంకాని వాహనం వివరాలను అలాంటి పంపిణీ లేదా రిజిస్ట్రేషన్‌కు వారంరోజుల్లోగా ఋణగ్రహీత / కొనుగోలుదారు రాతమూలకంగా తెలియజేయాలి. అలాంటి వివరాలను ఈ కింద పేర్కొన్న షెడ్యూలులో అంతర్భాగంగా ఒప్పందం అమలులో భాగంగా పరిగణించాలి / చదువుకోవాలి. ఈ ఒప్పందం అమలు సమయంలా అలాంటి ఆస్తి వివరాలు తెలియలేదని లేదా అందులో కొంతభాగం వివరాలు తెలియజేయలేదనే వాదన లేవనెత్తబోనని ఋణగ్రహీత అంగీకరిస్తున్నారు. వివరాలు తెలియజేయనందున తన బాధ్యత అమలులోకి రాదని, అది లోపభూయిష్టమని, లేదా చెల్లదని లేదా అది ఏ విధంగానూ అమలు చేయడానికి వీలులేదనే వాదన తీసుకురాబోమని ఋణగ్రహీత అంగీకరిస్తున్నారు.

3.6 సంబంధిత అధికారి నిర్దేశించిన గడువులోగా ఋణగ్రహీత వాహనం రిజిష్టర్ చేసుకోవాలి.

3.7 ఆస్తి / ఆస్తులకు సంబంధించిన వివరాలన్నీ తనకు తెలుసునని ఋణగ్రహీత ఇందుమూలంగా ధృవీకరిస్తున్నారు.

3.8 తీసుకున్న ఋణానికి దానిపై వడ్డీకి పూచీగా / భద్రతగా ఋణగ్రహీత ప్రామిసరీ నోటు రాసి ఇచ్చారు.

3.9 ఋణదాత తన పూర్తి విచక్షణమేరకు ఋణగ్రహీతనుండి తాను అవసరమనుకున్న మూడోపార్టీ గారంటీలను, అదనపు సెక్యూరిటీలను కోరవచ్చు. అలాంటి సందర్భాలలో ఋణగ్రహీత అదనపు సెక్యూరిటీలను ఇవ్వాల్సివుంటుంది. ఇందుకు సంబంధించి ఋణగ్రహీత కోరిన ఒప్పందాలను, హామీలను, పత్రాలను పవర్ ఆఫ్ అటార్నీలను అందజేసి వాటిని అమలు చేయవలసివుంటుంది. ఈ ఒప్పందం ప్రకారం తీసుకున్న ఋణమొత్తాన్ని పూర్తిగా చెల్లించినట్లు రుణదాత ధృవీకరించేవరకు ఋణగ్రహీత మధ్యలో ఋణాలు చెల్లింపునకు సంబంధించిన ఒప్పందాలను, కాంట్రాక్టులను, ఇచ్చిన పూచీ / హామీలను పత్రాలను రద్దు చేసుకోవడానికి వీలు లేదు.

## అధికరణం 4

**చెల్లింపుల పంపిణీ లేదా విభాగింపు**

4.1 రుణ ఒప్పందం ప్రకారం, బకాయిల చెల్లింపునకు సంబంధించిన ఋణగ్రహీత ఇచ్చిన పూచీ/హామీలపై, తనకు రావలసిన బకాయిల మొత్తాలను తాను అనుకున్న రీతిలో విభాగించే హక్కు ఋణదాత ఈ కింది పద్ధతిలో కలిగి వుంటాడు.

1) ముందు చెల్లింపుపై ప్రీమియం
2) వ్యయాలు, చార్జీలు, ఖర్చులు మరియు ఇతర డబ్బులు.
3) వ్యయం, ఛార్జీలు, ఖర్చులు తదితర డబ్బులపై వడ్డీ
4) సర్వీసు ఛార్జీలు
5) రుణఒప్పందం ప్రకారం చెల్లించవలసిన వడ్డీ ఏదైనా అదనపు వడ్డీతో సహా
6) రుణ ఒప్పందం ప్రకారం చెల్లించవలసిన అసలు మొత్తం వాయిదా బకాయిలు.
7) ఇతర ఒప్పందాల ప్రకారం చెల్లించవలసిన బకాయిలు తిరిగి చెల్లింపు, టైరు ఫైనాన్స్, ఫ్లీట్‌కార్డు సౌకర్యం. ఇన్సూరెన్స్ ఫైనాన్స్ వంటివి. ఆ ఒప్పందాల ప్రకారం ఋణగ్రహీత లేదా హామీదారు అనే అంశంతో సంబంధం లేకుండా

## అధికరణం 5

**ఆస్తివ్యయంలో ఋణగ్రహీత వాటా చెల్లింపు**

5.1 రుణదాత ఋణం పంపిణీచేయడానికి ముందే రుణగ్రహీత ఆస్తికి సంబంధించ వాటా మొత్తాన్ని డీలర్లు / ఉత్పత్తిదార్లు ఇతర వ్యక్తులకు చేసిన చెల్లింపు పత్రాలను, ప్రొఫార్మా ఇన్వాయిస్‌ను రుణదాతకు సమర్పించాలి.

## అధికరణం 6

**రుణ పంపిణీకి షరతులు**

6.1 రుణ ఒప్పందం మేరకు ఈ కింద పేర్కొన్న షరతులకు లోబడి రుణపంపిణీలకు సంబంధించి రుణదాత బాధ్యత వుంటుంది.

ఎ) అధికరణం3లో పేర్కొన్న విధంగా ఋణదాత పేరిట ఆయనకు సంతృప్తి కల్గించే రీతిలో రుణగ్రహీత భద్రత (సెక్యూరిటీ) / పూచీ కల్పించి, గ్యారంటీలను సమర్పించి రుణమొత ఆతనికి సంబంధించి ప్రామిసరీనోటును, అవసరమైన ఇతర పత్రాలన్నీ సమర్పించవలసివుంటుంది.

బి) రుణగ్రహీత ఋణచెల్లింపులలో వైఫల్యం చెందకుండా వుండటం.

సి) ఈ ఒప్పందం మేరకు రుణగ్రహీత తన బాధ్యతను నిర్వహించడానికి వీలులేని అసాధారణ పరిస్థితులు లేదా ఇతర పరిస్థితులు సంభవించకుండా వుండటం.

## అధికరణం 7

7.1 ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి, దానిని అమలుచేయడానికి రుణ గ్రహీత న్యాయపరంగా తగిన సామర్థ్యం కలిగి వుండాలి. ఒప్పందంలో పేర్కొన్న బాధ్యతలను నిర్వహించకుండా / అమలు చేయకుండా చట్టపరంగా, న్యాయపరంగా, తీర్పులు, డిక్రీలు, కూలింగ్, కాంట్రాక్టు తదితర అంశాల వారీగీ రుణ గ్రహీతను నిరోధించే / అడ్డుకునే విధంగా వుండరాదు. సంతకాలు జరిగిన వెంటనే రుణ గ్రహీతపై ఈ ఒప్పందం చట్టబద్ధంగా అందుబాటులోకి వస్తుంది. ఒప్పందంలో భాగస్వామిగా వున్న ఋణగ్రహీతపై ఒప్పందం అమలులోకి వస్తుంది. చట్టపరమైన నిబద్ధత వెంటనే అమలులోకివస్తుంది.

7.2 తాకట్టుపెట్టిన ఆస్తిపై ఏలాంటి ఎన్‌కంబరెన్స్, పరాధీనత లేదా ధారణాధికార హక్కులుండరాదు.

7.3 తాకట్టు ఆస్తిపై సహసంబంధింత పత్రాలను కలిగి వుండాలి. ఋణగ్రహీత ఈ ఒప్పందాన్ని పూర్తి అమలు చేయడానికి అవసరమైన అన్ని అనుమతులు, ఆమోదాలు, సమ్మతులు, లైసెన్సులు, పర్మిషన్లు పొందివుండాలి. ఋణగ్రహీత తాను చట్టబద్ధంగా చెల్లించవలసి వున్న అన్ని పన్నులు, బకాయిలు చెల్లించివుండాలి. సదరు ఆస్తిపై ఏ వ్యక్తి నుండి డిమాండు, క్లెయిము, నోటీసులు పొందివుండరాదు.

7.4 ఈ ఒప్పందం అమలులో వున్న కాలంలో వాహనాలను నడిపై డ్రైవర్ తగిన డ్రైవింగ్ లెసెన్స్ కలిగి వుండేలా రుణగ్రహీత అన్ని సందర్భాలలో జాగ్రత్తలు తీసుకోవాలి.

7.5 రుణగ్రహీతపై సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి దావాలు (సూట్) చర్యలు, క్లెయిములు వుండరాదు లేదా అవి వేయడానికి (సివిల్, క్రిమినల్ తదితర ) సిద్ధంగా వుండరాదు.

## అధికరణ 8

### ఋణగ్రహీత పూచీలు / హామీలు

**రుణం తీసుకున్న వ్యక్తి :-**

ఎ) ఈ ఒప్పందం మొదట షెడ్యూలులో పేర్కొన్న విధంగా నిర్దిష్ట ప్రయోజనం కోసమే మొత్తం రుణాన్ని వాడుకోవాలి.

బి) ఒప్పందం పూర్తి చేయడంలో జాప్యానికి కారణమైన పరిస్థితులు, ఘటనల గురించి వెంటనే తెలియజేయాలి.

సి) చట్టపరమైన అన్ని నియమనిబంధనలకు ఖచ్చితంగా, నిర్ణీత కాలవ్యవధిలో కట్టుబడి వుండాలి. సదరు ఆస్తిపై విధించిన అన్ని ఛార్జీలను చెల్లించాలి. సదరు ఆస్తిపై వాడకం, కార్యకలాపాలు / నిర్వహణ, అందువల్ల వచ్చే రుణబాధ్యతలకు పూర్తిగా ఆయనే బాధ్యుడు.

డి) రుణదాత ఆమోదించిన బీమా సంస్థతో సదరు ఆస్తిపై అన్నివేళల తగువిధంగా, సక్రమంగా బీమా చేయించాలి. అన్ని ప్రమాదాలు, కల్లోలాలు, పౌర సమాజంలో అలజడులు, వరదలు మరియు సదరు ఆస్తికి కలిగే నష్టభయాలు, 3వ పార్టీపై అపరిమిత రుణబాధ్యత రిస్కులు వంటి వాటితో సహా ఋణమొత్తానికి పూచీ / భద్రత కల్పించే విధంగా, అలాంటి నష్టం జరిగినపుడు ఋణదాతను బీమా పరిహారం పొందే లబ్ధిదారుగా పేర్కొనేలా బీమా వుండాలి.

ఇ) భూకంపాలు, వరదలు, టైఫూన్ వంటి తుఫాన్‌లు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు, దైవఘటనలు సంభవించినపుడు, చోరీలు దొంగతనాల వంటివాటివల్ల జరిగిన ఆస్తినష్టం, దెబ్బతినడం, అందువల్ల తనకు కలిగిన కష్ట నష్టం గురించి ఋణగ్రహీత ఋణదాతకు వెంటనే సమాచారం అందించాలి.

ఎఫ్) ఈ ఒప్పందం అమలుకు అవసరమైన అన్ని అనుమతులు, ఆమోదాలు, సమ్మతులు, లైసెన్సులు, పర్మిషన్లు పొందడానికి తాకట్టు ఆస్తిపై సహసంబంధపూచీపత్రాలు మరియు అవసరమైన అన్ని పత్రాలు అందజేయడానికి, అవసరమైన చర్యలన్నీ తీసుకోవాలి

జి) ఋణదాతనుండి రాతపూర్వక అనుమతి లేకుండా సదరు ఆస్తి విక్రయం, లీజు, బదిలీ, బాధ్యత కల్పించడం, తాకట్టు పెట్టడం, ఏవిధమైన రీతిలోనూ ఆస్తి ఎంకంబరెన్స్ కల్పించడం గానీ, అధీనంలోని ఆస్థిని కొంతభాగం ఇతరులకివ్వడంగానీ చేయరాదు. ఈ నిబంధనలను కాదని సదరు ఆస్తిని ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ పరులకు బదిలీ చేయడం నేరపూరిత విశ్వాస ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇందుకు సంబంధించి రుణదాత రుణం తీసుకున్న వ్యక్తిపై / వ్యక్తులపై మోసం కేసుపెట్టి, నేరంచేసినట్లు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయించి తగు క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. తాకట్టు పెట్టిన ఆస్తులు అనుభవదారు హోదాలో ఋణగ్రహీత ఆధీనంలో వుంటాయి.

హెచ్) ఋణం ఇంకా తీర్చవలసివున్న సమయంలో సదరు ఆస్తిని సక్రమంగా సరైన స్థితిలో వుంచి ఋణగ్రహీత అవసరమైన మరమ్మత్తులు, అవసరమైన చేర్పులు, మెరుగుదలలు చేయాలి.

ఐ) ఋణగ్రహీత తాను తీసుకున్న అప్పు తీర్చడంలో భాగంగా ఇచ్చిన ముందు తేదీ చెల్లింపు చెక్కులను రుణదాత చెల్లింపుకోసం బ్యాంకుకు సమర్పించినపుడు తన ఖాతాలో తగిన నగదు నిల్వ వుండేలా జాగ్రత్త వహించాలి.

జె) భారత ప్రభుత్వానికి చెల్లించవలసిన ఆదాయపు పన్ను, అన్ని ఇతర అన్ని పన్నులు మరియు రెవెన్యూ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు చెల్లించాల్సిన పన్నులు, సెస్సెల చెల్లింపులను కొనసాగించాలి. ప్రస్తుతానికి సదరు ఆస్తులపై పన్నులు, రెవెన్యూ బకాయిలేవీ లేవు.

కె) ఆస్తి కొత్తవాహనమైన 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం సదరు వాహనాన్ని సంబంధిత అధికారివద్ద రిజిష్టరు చేయించాలి. రిజిష్టరు పత్రంలో ఋణదాత పేరిట వవరాలు నమోదు చేయించి, ఆమోదించాలి. కల్పించిన వాహనాలకు, కల్పించబోయే వాహనాలకు తాకట్టు బాధ్యత వహించాలి. ఆస్తి వాడిన వాహనమైతే ఋణగ్రహీత వాహనం ఆర్‌సి పుస్తకంలో ఆ వాహనం ఋణదాత వద్ద తాకట్టులో వున్నట్లు వివరాలు పొందుపరచి ఆమోదం పొందాలి.

ఎల్) ఋణం తీసుకున్న వాహనం / వాహనాలు డెలివరీ తీసుకన్నపుడు సంబంధిత వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రతిని ఇవ్వాలి.

ఎం) ఆస్తి వాహనమైనందున సంబంధిత వాహనం రిజిస్ట్రేషన్ పుస్తకం నకలుకోసం దరఖాస్తు చేయరాదు. దరఖాస్తును ఋణదాతకు వాహనాల బాధ్యత ఆమోదం కోసం సమర్పించాలి.

ఎన్) ఆస్తిచోరీ అయినా, నష్టం కలిగినా ఆ విషయం రాత మూలకంగా రుణదాతకు తెలియజేయాలి. ఇలాంటి సందర్భాలలో సదరు ఆస్తి నష్టంలోసం బీమా కోసం క్లెయిము దరఖాస్తు చేయాలి. లేదా ఆస్తి రిజిస్ట్రేషన్ పుస్తకం పోయినా, నష్టం కలిగినా, కన్పించకపోయినా, ఆస్తి బీమా పాలసీ పోయినా 3 పనిదినాలలో క్లెయిముకోసం చేసిన దరఖాస్తు వివరాలు తెలియజేయాలి. అలాంటి సందర్భాలలో ఈ ఒప్పందం ప్రకారం తన హక్కులకు భంగం కలుగని రీతిలో ఋణదాత తన ప్రయోజనాల పరిరక్షణకోసం ఋణగ్రహీత చేపట్టవలసిన చర్యలను తెలియజేయాలి.

ఒ) తాకట్టులో వున్న ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి, మున్సిపల్ కార్పోరేషన్‌కు, ప్రాంతీయ రవాణా సంస్థకు లేదా ఇతర సంస్థలకు ప్రస్తుతం అమలులో వున్న, భవిష్యత్‌లో మారే పన్నులు, రేట్ల మదింపులు, సెస్సులు, రుణగ్రహీత చెల్లించాలి. ఋణదాత కోరిన వెంటనే ఇలాంటి పన్నుల చెల్లింపులకు సంబంధించిన రసీదులను ఋణగ్రహీత అందజేయాలి.

పి) తాకట్టులో వున్న ఆస్తికిగానీ లేదా అందులోని కొన్ని భాగాలకు గానీ నష్టం జరగకుండా చూడాలి. ముందుగా రాతమూలకంగా ఋణదాత అనుమతి లేకుండా పూచీ / భద్రలకు నష్టం / విఘాతం వాటిల్లే చర్యలకు పాల్పడరాదు. సదరు ఆస్తిని ప్రత్యక్షంగా, పరోక్షంగా బదిలీ చేయడాన్ని నేరపూరిత విశ్వాసఘాతుకంగా పరిగణిస్తారు. పైగా అలా చేసిన ఋణగ్రహీతపై చీటింగ్ (మోసం) కేసు పెడతారు. ఋణదాత అవసరమనుకుంటే ఋణగ్రహీతపై క్రిమినల్ ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేయించి తదుపరి చర్యలు చేపడతారు.

క్యూ) ఇప్పటికే ఇచ్చిన సెక్యూరిటీ / పూచీని ధృవపరచేందుకు ఋణదాత కోరిన రీతిలో పూచీను మరింత మెరుగుపరిచే, సదరు ఆస్తిపై హక్కు పరిహార ప్రత్యామ్నాయాలు కల్పించే పత్రాలను ఋణగ్రహీత తన స్వంత ఖర్చులతో ఋణదాతకు అందించాలి.

ఆర్) నష్టభర్తీకి, ఋణదాతకు నష్టభర్తీకి అంగీకరించి, అన్ని వ్యయాలు, ఖర్చులు క్లెయిములు, చర్యలు (ప్రమాదాలు, నష్టం, తదితర వైపరీత్యాలు వాటిల్లినపుడు 3వ పార్టీ ఋణబాధ్యత సహా) వాటివల్ల ఋణదాతపై భారం పడకుండా చూడాలి. న్యాయపరమైన ఖర్చులు, ఫీజు, స్వాదీన ఖర్చులు, భీమా మరియు ఆస్తి అమ్మకానికి సంబంధించిన ఖర్చులన్నీ ఋణగ్రహీతే భరించాలి. ముందు తేదీ వేసిన చెక్కుల ద్వారా బకాయిల చెల్లింపు జరగనపుడు, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం క్రింద, సొమ్మువసూలుకు, క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ తదితర సంస్థలద్వారా చేపట్టేందుకు ఋణదాతకు అయ్యే ఖర్చులన్నింటినీ ఋణగ్రహీతలే భరించాలి. ఇలాంటి ఖర్చుల బాధ్యత అప్పు తీసుకున్న వారిదే.

ఎస్) ఋణదాత ఆయా సమయాలలో తెలియజేసే నియమనిబంధనలను ఋణగ్రహీత పూర్తిగా అవగాహన చేసుకునేలా చూడాలి.

## అధికరణం 9

**ఆస్తి ధరల సవరణ**

9.1 ఈ ఒప్పందంపై సంతకాలు చేశాక సదరు ఆస్తి ధరను పెంచితే, అలా సవరించిన / పెంచిన ధరలలో తేడా మొత్తాన్ని ఋణగ్రహీతే చెల్లించాలి. అలాంటి ఆస్తి సమకూర్చుకోవడానికి పెంచిన ధరలో లేదా భరించే బాధ్యత ఋణగ్రహీతదే. అలా పెరిగిన ఆస్థి ధరలు చెల్లించడానికి ఋణదాత ఎలాంటి ఋణం ఇవ్వరు. ఋణదాతకు అలాంటి బాధ్యత వుండదు. అలాంటి సందర్భాలలో ఇలాంటి ఋణ లావాదేవీలను ఋణదాత రద్దుచేసుకోవచ్చు. డీలరు / ఉత్పత్తి దారుడు చెల్లించిన బుకింగ్ ధరను, ఈ ఒప్పందంలోని ఇతర నిబంధనలకు భంగం లేని రీతిలో ఆ మొత్తాల ను వాపసు తీసుకునే హక్కు ఋణదాతకు ఉంటుంది.

## అధికరణం 10

**డెలివరీ**

10.1 ఉత్పత్తి దారు (డీలరు) ఇతర వ్యక్తుల నుండి ఆస్తిని డెలివరీ తీసుకునే బాధ్యత పూర్తిగా ఋణగ్రహీతదే. ఆస్తి లేదా వాహనం ఫిట్‌నెస్, నాణ్యత పరిస్థితిని తనిఖీ చేసి తీసుకునే బాధ్యత ఋణగ్రహీతదే. ఆస్తిని డెలివరీ తీసుకోగానే ఋణగ్రహీత ఆ విషయం ఋణదాతకు తెలియజేయాలి.

10.2 ఉత్పత్తిదారు / డీలరు / ఇతర వ్యక్తులు, సంస్థల నుండి ఆస్తి డెలివరీలో జాప్యానికి ఋణదాతకు ఎలాంటి బాధ్యత లేదనే సంగతి ఋణగ్రహీత గుర్తించి, అంగీకరించాలి. ఏదైనా డేమరేజ్ వ్యయం, ఆస్తికి సంబంధించిన నాణ్యత, ఆస్తి పరిస్థితి, ఫిట్‌నెస్ వంటి విషయాలలో ఋణదాతకు ఎలాంటి బాధ్యత వుండదు. అలాంటి బాధ్యత నుండి ఋణదాతకు ఋణగ్రహీత మినహాయింపు కల్గిస్తున్నారు. ఆస్తి డెలివరీ చేయలేదని గానీ లేదా మరే ఇతర కారణంతోగానీ అలాంటి సాకులతో గానీ నిర్ణీత ఋణవాయిదాల మొత్తాల చెల్లింపుకు ఋణగ్రహీత నిలిపివేయడానికి వీలులేదు.

## అధికరణం 11

భీమాపాలసీ షరతులు, నిబంధనలకు విరుద్ధంగా ఆస్తిని తానుగానీ, తన సేవకుల ద్వారా లేదా ఏజెంట్ల ద్వారా అనుమతి లేని ఇతర ప్రయోజనాల కోసం వాడుకోబోనని రాతమూలకంగా హామీ ఇవ్వాలి. / ఇస్తున్నారు. బీమా చెల్లకుండా చేసే చర్యలకు అనుమతించరు. ముఖ్యంగా ఆస్తిని / వాహనాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, అటవీ, ఎక్సైజ్, కస్టమ్స్, సేల్‌టాక్స్, మధ్యనిషేధం, మాదకద్రవ్యాలు, రైల్వేఆస్తులు, ఆక్రమాస్తులు, స్వర్ణనియంత్రణకు విరుద్ధంగా ఎలాంటి సరుకులు, వస్తువుల రవాణాకు వాడరాదు. ఎలాంటి చట్టవిరుద్ధ, అక్రమకార్యకలాపాలకు పాల్పడరాదు. అలాంటి చట్ట వ్యతిరేక చర్యల వల్ల వాహనవాడకంవల్ల ఋణదాత ఆస్తికి కలిగే నష్టాలకు ఋణగ్రహీతే బాధ్యత వహించాలి. ఈ ఒప్పదంలో పేర్కొన్న ప్రకారం ఋణదాతకు తెలియజేసిన రీతిలో, అలాంటి అనవసరాలకోసమే ఆస్తిని తన సొంతవ్యయం, ఖర్చులతో వాడుకోవడానికి ఋణగ్రహీత హామీ ఇస్తున్నారు.

## అధికరణం 12

**బీమా మరియు నిర్వహణ**

12.1 ఋణానికి భద్రత / పూచీని పరిరక్షించేందుకు గాను ఋణదాత నిర్దిష్ట హక్కును బీమాపత్రంలో చేరుస్తారు. ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన వెంటనే సమగ్ర విధానంలో భాగంగా ఋణగ్రహీత ప్రమాదం, అగ్నిప్రమాదం తదితర విపత్తుల వల్ల కలిగే నష్టానికి ఆస్తిని బీమా చేయిస్తారు. సమ్మెలు, కల్లోలాలు, పౌరు8ల అలజడులు, అందోళనలు, వరదలు మరియు ఆస్తి ప్రమాదాలకు గురయ్యే ఆస్కారమున్న ప్రమాదాలు, మూడవపార్టీ బాధ్యత వంటివీ ఇందులో చేరివుంటాయి. ఋణదాత ఆమోదించిన బీమా కంపెనీలో ఈ పాలసీ చేయించాలి. ఈ ఒప్పందం అమలులో వున్న కాలమంతటా బీమాపాలసీ ప్రభావకారిగా అమలులో వుండటానికి అవసరమైన ప్రీమియం తదితర మొత్తాలను నిర్ణీత గడువుకు ముందే క్రమంతప్పకుండా భీమా కంపెనీకి చెల్లించాలి. ఋణదాత కోరిన వెంటనే అలాచెల్లించిన ప్రీమియం రసీదు పత్రాలను, పాలసీలను ఋణదాత తనిఖీకి పరిశీలనకు అందజేయాలి. ప్రతిబీమా పాలసీ ఋణగ్రహీత పేరున, ఋణదాతను 'లాస్‌పేయీ' గా పేర్కొని ఆమోదం పొందినదిగా, ఋణదాత బ్యాంకర్ల పేరిట ఆమోదం పొందేదిగా వుండాలి. ఋణదాత అలా కోరినపుడు

12.2 బీమా పాలసీ నియమనిబంధనలు అనుమతించని ఏ ఇతర ప్రయోజనాలకోసం ఋణగ్రహీత ఆస్తిని వాడుకోరాదు. వాహన బీమాను చెల్లకుండా చేసే ఎలాంటి కార్యరూపాలకు, చర్యలకు పాల్పడరాదు. అందుకు అనుమతించరాదు.

12.3 ఋణదాత తన విచక్షణ పరిధిలో ఒక సంధానకర్త (ఫెసిలిటేటర్)గా ఋణగ్రహీత తరపున బీమా చేయిస్తారు. ఆమోదించిన బీమాకంపెనీకి ఋణగ్రహీత ద్వారా ముందు తేదీలతో చెల్లింపు వర్తించే చెక్కులు, పే ఆర్డర్లు, మరిఇతర పద్ధతుల ద్వారా బీమా ప్రీమియం చెల్లించే ఏర్పాటు చేస్తారు. ఏ కారణంవల్లనైనా ఋణదాత చెల్లింపులేవైనా జరపకపోతే బీమాకంపెనీకి అవసరమైన ప్రీమియం చెల్లించే, ఆస్తిని బీమా చేయించే బాధ్యత ఋణగ్రహీతకు తగ్గదు / ప్రభావం వుండదు.

12.4 భీమా పరిహారం పొందడంలో మొదటి క్లెయిమ్ ఋణదాతదే. ఋణదాత తన బకాయిలు రాబట్టుకోవడానికి, తన ప్రయోజనాలు పరిరక్షించుకోవడంలో భాగంగా బీమా పరిహారం క్లెయిమ్ పొందే హక్కును తిరుగులేని విధంగా ఋణగ్రహీత ఇందుమూలంగా ఋణదాతకు కల్పిస్తున్నారు. బీమాపాలసీకి సంబంధించి, ఆయా సమయాలలో పాలసీ రెన్యువల్ / నవీకరణకు సంబంధించిన ఋణదాత జారీచేసే అన్ని ఆదేశాలను ఋణగ్రహీత విధిగా పాటిస్తారు.

12.5 వాహనానికి ఏదైనా ప్రమాదం సంభవించినపుడు గానీ లేదా మరే ఇతర కారణం వల్లగానీ మరమ్మత్తులు అవసరమైనపుడు ఎలాంటి అనవసర జాప్యం లేకుండా ఋణగ్రహీత తన ఖర్చుతో ఆస్తికి మరమ్మత్తు చేయిస్తారు. ప్రమాద పరిహారం పొందడానికి అవసరమైన బీమా క్లెయిములు, పరిష్కారానికి గాను ఋణగ్రహీత బిల్లులు సమర్పిస్తాడు. ఋణగ్రహీత నుండి బకాయిలు పెండింగులో లేకపోతే బీమా కంపెనీ నుండి వచ్చిన బీమా పరిహార మొత్తాలను ఋణదాత ఋణగ్రహీతకు అందజేస్తారు.

## అధికరణం 13

__చెల్లింపులలో వైఫల్యం__

13.1 ఈ ఒప్పందంలో పేర్కొన్న రీతిలో ఋణగ్రహీత ఋణాలను లేదా ఏదైనా ఫీజు, చార్జీలు, వ్యయం, ఖర్చులకు గాను లేదా ఏదైనా వాయిదా మొత్తాన్ని చెల్లించకపోయినా, నిర్ణీత తేదీలలో చెల్లించవలసిన మొత్తాలను చెల్లించకపోతే, లేదా

13.2 ఋణగ్రహీత (ఒక వ్యక్తి అయితే మరియు ఒకరి కంటే ఎక్కువమంది వుంటే, వారిలో ఎవరో ఒకరు) మరణించినా, ఏ పరిధిలో అయినా తనను దివాలా తీసి వారిగా ప్రకటించడానికి ఏ చర్య తీసుకున్నా, లేదా రిసీవర్, ట్రస్టీ నియామకంకోసంగానీ లేదా తన ఆస్తులకు ముఖ్యంగా తనఖాలో వున్న ఆస్తులకు సంబంధించి ఇదే రకమైన రిసీవర్‌కు ట్రస్టీని నియమించే వుద్దేశ్యంతో చర్యలు తీసుకున్నా లేదా తన ఏదైనా ఆస్తులకు అలాంటి అధికారుల నియామకానికి చర్యలు తీసుకున్నా లేదా

13.3 ఋణగ్రహీత (కార్పోరేట్ సంస్థ లేదా భాగస్వామ్య సంస్థ అయితే)కు వ్యతిరేకంగా ఎవరైనా 3వ పార్టీ ఆ వ్యాపార సంస్థ రద్దుకు, లేదా పునర్నిర్మాణానికి, లేదా రిసీవర్, ట్రస్టీ నియామకం కోసంగానీ, లేదా తన ఆస్తులకు ముఖ్యంగా తనఖాలో వున్న ఆస్తులకు సంబంధించి ఇదే రకమైన రిసీవర్, ట్రస్టీల నియామకంకోసం ఏ చర్యలు తీసుకున్నా, చర్యలు ప్రారంభించినా లేదా

13.4 ఋణదాత నుండి ముందుగా రాతపూర్వక సమ్మతి తీసుకోకుండా ఋణగ్రహీత తనఖాలో వున్న ఆస్తుల అమ్మకానికి, ఎన్‌కంబరెన్స్ లేదా అమ్మకం తలపెట్టినా ఆస్తుల బదిలీ చేయదలచినా, ఎన్‌కంబరెన్స్ సృష్టించినా లేదా

13.5 ఋణగ్రహీత నిర్ణీత నిబంధనలు, షరతులకు అనుగుణంగా నిరాదరణకు / తిరస్కరణకు గురైన పోస్ట్‌డేటెడ్ చెక్కులు / ఇసిఎస్‌లకు బ్యాంకు చార్జీల చెల్లింపులో విఫలమైన, తాకట్టులో వున్న ఆస్తికి బీమా ప్రీమియం చెల్లించకపోయినా లేదా

13.6 తాకట్టులో వున్న ఆస్తిని స్వాధీనం చేసుకున్నా, ఏ అధికారి అయినా చేసినా లేదా ఆధీనంలోకి తీసుకున్నా లేదా ఏదైనా ఎగ్జిక్యూషన్ ప్రొసీడింగ్స్ ప్రారంభించినా లేదా

13.7 తాకట్టులోని ఆస్తికి సంబంధించి ఆయా సందర్భాలలో అమలులో వున్న నిబంధనలను పాటించడంలో ఋణగ్రహీత విఫలమైనా పన్నులు, సుంకాలు, డ్యూటీలు చెల్లించడంలో విఫలమైన లేదా ఇతర అధికారిక లాంఛనాలను పాటించడంలో విఫలమైనపుడు లేదా

13.8 తాకట్టులో వున్న ఆస్తి చోరీకి గురైనా, ఏ కారణంవల్లనైనా పత్తా తేలకపోయినా

13.9 తనఖాలో వున్న ఆస్తిని బాకీ కిందపట్టుకున్నా, లేదా ముప్పువాటిల్లే పరిస్థితి ఏర్పడినా, ఏ విధమైన నష్టం జరిగినా, వినియోగించడానికి పనికిరాకపోయినా లేదా 3వ పార్టీకి ఈ ఆస్తి వల్ల ప్రమాదంలో శరీరానికి గాయం కలిగించినా లేదా

13.10 ఈ కింద పేర్కొన్న నిబంధనలు, షరతుల మేరకు ఋణగ్రహీత ఋణదాతకు ఇచ్చిన లేదా ఇవ్వబోయే పోస్ట్‌డేటెడ్ చెక్కులు, ఇసిఎస్‌లను బ్యాంకుల్లో సమర్పించినపుడు ఏ కారణంవల్లనైనా అవి తిరస్కరణకు గురైనపుడు, షరతులు పాటించనపుడు లేదా

13.11 ఋణగ్రహీత ఋణదాతకు అధికరణం 2.10 ప్రకారం ముందుచెల్లింపు తేదీలతో ఇచ్చిన చెక్కులు / ఇసిఎస్‌లకు చెల్లింపులు చేయవద్దని ఋణగ్రహీత బ్యాంకులకు సూచనలు ఇచ్చినపుడు లేదా

13.12 తాకట్టులో వున్న ఆస్తి అయిన వాహనం, ఋణదాతపేరిటి తాకట్టు ఆమోదంతో రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రతిని అందజేయడంలో ఋణగ్రహీత విఫలమైనపుడు లేదా

13.13 ఈ ఒప్పందం మేరకు ఋణదాత ప్రయోజనాలకు భంగా వాటిల్లుతుందనుకున్నపుడు లేదా తాకట్టులో వున్న ఆస్తికి ముప్పు / నష్టం కలుగుతుందని ఋణదాత సముచితమని భావించినపుడు లేదా అలాటి పరిస్థితులు ఏర్పడ్డాయనే సహేతుక కారణాలు ఋణదాతకు కన్పించినపుడు లేదా

13.14 ఈ ఒప్పందం ప్రకారం ఋణగ్రహీత ఆస్తుల వివరాలను దాఖలు చేయడంలో విఫలమైనపుడు (పాత కొత్త వాహనాలు సహా) లేదా

13.15 ఈ ఒప్పందంలోని ఏవైనా షరతులను, నియమనిబంధనలను ఋణగ్రహీత ఉల్లంఘించినపుడు, ఋణదాత ఇచ్చిన ఏదైనా సమాచారం లేదా ఋణగ్రహీత చేసిన అభ్యర్థనలను పాటించనపుడు లేదా ఋణగ్రహీత అందజేసిన సమాచారం సరిగా లేదని, తప్పుదోవ పట్టించేదిగా వుందని భావించినపుడు లేదా

13.16 ఋణదాత తన ప్రయోజనాలకు భంగకరమైన ఇతర పరిస్థితులు ఏర్పడ్డాయని భావించినపుడు లేదా

13.17 ఋణగ్రహీత దివాలా తీశాడని, ఋణాలు చెల్లించలేదని ప్రకటించినపుడు (కంపెనీ అయితే ఋణగ్రహీతపై లిక్విడేషన్ ప్రొసీడింగ్స్ దాఖలైనపుడు, కంపెనీ రద్దును కోరినపుడు) లేదా

13.18 ఋణదాత, ఋణగ్రహీతల మధ్య కుదిరిన ఇతర ఒప్పందాల కింద ఋణగ్రహీత తన బాధ్యతల నిర్వహణలో విఫలమై, బకాయిల చెల్లింపులో విఫలమైనపుడు

## అధికరణం 14

**ఋణదాత హక్కు**

14.1 పైన పేర్కొన్న ఏదేని కారణాల వల్ల లేదా ఘటనల వల్ల ఋణగ్రహీత బకాయిల చెల్లింపులో విఫలమైనపుడు ఋణదాతనుండి నోటీసు అందిన 10 రోజుల్లోగా ఋణగ్రహీత ఈ కింద పేర్కొన్న వాటిని చెల్లించే బాధ్యత కలిగివుంటాడు.

ఎ) వాయిదా మొత్తాల బకాయిలు

బి) ఒప్పందం పూర్తికాలం అమలుకావాలంటే మిగతా కాలానికి ఋణగ్రహీత చెల్లించాల్సిన ఋణబకాయి వాయిదాలు

సి) మొదట షెడ్యూలులో పేర్కొన్న రేటు మేరకు బకాయీగా వున్న అసలు మొత్తంపై మరియు ఇతర మొత్తాలపై అదనపు వడ్డీ చెల్లించాలి.

డి) బీమా ప్రీమియం చెల్లింపులో మరియు ఇతర పన్నుల చెల్లింపులో విఫలమైనపుడు వడ్డీకే పరిమితం కాకుండా ఏ రకమైన స్వభావం కలిగినవైనా ఇతర చార్జీలు, మొత్తాలను చెల్లించాలి.

బి) అయితే, ఋణగ్రహీత సదరు ఆస్తిని ఋణదాతకు అందుబాటులో లేకుండా చేయడం లేదా రహస్యంగా వ్యవహరించడం వంట అసాధారణ పరిస్థితులు ఉత్పన్నమైతే లేదా ఋణగ్రహీత సదరు ఆస్తిని చట్టవ్యతిరేక ప్రయోజనాలకు వాడుతుంటే, ఆస్తులను అసాధారణ రీతిలో వాడి చెడగొడుతుంటే లేదా ఒప్పందం మేరకు ఋణదాతకు బకాయిల వసూలుకుగాను అదనపు హామీ / భద్రతగా వుంచిన ఋణగ్రహీత ఆస్తిని

అన్యాక్రాంతం చేస్తుంటే, అలాంటి సందర్భాలలో ఎలాంటి ముందునోటీసు ఇవ్వకుండానే సదరు ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి హక్కు ఋణదాతకు వుంటుంది.

14.2 జారీ చేసిన నోటీసులో పేర్కొన్న డిమాండ్‌కు అనుగుణంగా వ్యవహరించడంలో ఋణగ్రహీత విఫలమైతే, సదరు ఆస్తిని ఋణగ్రహీత తన ఖర్చుతో, ఋణదాత పేర్కొన్న చోట సదరు ఆస్తిని ఋణ గ్రహీతకు పంపిణీ చేసినపుడు తొలుత ఏ స్థితిలో వుండిందో అదే స్థితిలో ఋణదాతకు స్వాధీనం చేయాల్సి వుంటుంది. అలా చేయకపోతే ఎలాంటి నోటీసు లేకుండా ఆస్తి ఎక్కడున్నా దాన్ని స్వాధీనం చేసుకునే హక్కును ఋణదాత కలిగి వుంటాడు. అలా ఋణదాత ఆస్తిని స్వాధీనం చేసుకునేటపుడు ఋణగ్రహీత ఎలాంటి అవరోధాలు కల్పించరాదు. ఇలా ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ఋణదాత అధికృత ప్రతినిధులు, ఉద్యోగులు, అధికారులు మరియు ఏజెంట్లు ఆస్తి ఆవరణ లేదా గ్యారేజీ, గోదాములో ఎలాంటి అవరోధాలు లేకుండా ప్రవేశించే హక్కును కలిగివుంటారు. అలా ప్రవేశించి ఆస్తిని స్వాధీనం చేసుకుంటారు. అందుకు ఋణగ్రహీత సహకరించకపోతే, ఋణదాత అవసరమైతే అలాంటి ఆవరణకు బద్దలు చేసి ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు కలిగివుంటారు. ఋణదాత తన హక్కులకు లోబడి వ్యాన్ లేదా ఇతర వాహనం ద్వారా సదరు ఆస్తిని తీసుకువెళతారు. అలాంటి ఆస్తిని స్వాధీనం, తరలిపు కోసం ఋణదాతకయ్యే ఖర్చులను, ఛార్జీలను చెల్లించే బాధ్యత ఋణగ్రహీతదే. అలాంటి వాహన విక్రయానికి కూడా ఋణ గ్రహీత తన సమ్మతి తెలియజేయవలసివుంటుంది.

14.3 ఋణదాత అధికృత ప్రతినిధులు, ఉద్యోగులు, ఏజెంట్లు ఆస్తిని స్వాధీనం చేసుకున్నాక ఆస్తి వివరాలపట్టికను నమోదు చేస్తారు. ఆస్తిస్వాధీనం, లేదా ఋణగ్రహీత అప్పగింత జరిగినపుడు ఋణదాత ఆస్తి వివరాలలో పట్టికతో కూడిన నోటీసును ఋణగ్రహీతకు పంపుతారు. కాంట్రాక్టు ప్రకారం బకాయిలను చెల్లించ, వాహనాన్ని వాపసు తీసుకువెళ్ళడానికి ఋణగ్రహీతకు 10 రోజుల సమయమిస్తారు. పైన పేర్కొన్న వ్యవధిలోగా ఒప్పందంలో పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైతే ఆస్తికి సంబంధించిన ఆరనసి పుస్తకం, బీమా సర్టిఫికేట్, పన్నుటోకెన్ పర్మిట్ సహా మూల పత్రాలను ఋణదాతకు అప్పగించాల్సి వుంటుంది. ఆస్తి వాహనమైనందున స్వాధీనం లేదా ఆ ఆస్తి అప్పగింత సమయమంలో వాహనంలో అలాంటి పత్రం లేకుంటే అలాంటి సందర్భాలలో సదరు ఆస్తి పత్రాలకు ఋణ దాత లేదా వారి ప్రతినిధి / ఏజెంట్ గుర్తించిన కొనుగోలు దారుకు బదిలీ చేయడానికి అవసరమైన పత్రాలను అందజేయడంలో ఋణగ్రహీత సహకరించాలి. ఋణగ్రహీత అలాంటి సహకారం అందించకపోతే వీలైనంత త్వరలో సదరు ఆస్తిని అమ్మడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకోవడానికి ఋణదాత అధికారం కలిగివుంటారు.

14.4 ఋణదాత గాని వారి అధికృత ప్రతినిధులు, అధికారులు, ఏజెంట్లు గానీ తాకట్టులోవున్న ఆస్తిని స్వాధీనం చేసుకునేటపుడు అక్కడున్న వస్తువులు పరికరాలకు నష్టం వాటిల్లితే అందుకు వారు ఏ విధంగానూ బాధ్యులు కారనీ, ఆ సందర్భంలో జరిగే నష్టం, డ్యామేజీ, లిమిటేషన్ తదితరాలకు వారిని బాధ్యులను చేయబోనని ఋణగ్రహీత ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.

14.5 ఋణదాతకు సంతృప్తికరమైన రీతిలో ఋణగ్రహీత బకాయి మొత్తాన్ని పూర్తిగా చెల్లించినపుడు సదరు ఆస్తిని ఋణగ్రహీతకు అప్పగించడానిఇక ఋణ దాత ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు. ఋణదాత తన విచక్షణకు లోబడి, ఋణగ్రహీత నుండి అవసరమైన హామీలు / పూచీలు తీసుకుని బకాయిలలో కొంత మొత్తాన్ని చెల్లించినా ఆస్తిని విడుదల చేయవచ్చు. ఆస్తి స్వాధీనం / అప్పగింతకు ఋణదాతకయ్యే ఖర్చులను, గ్యారేజీ అద్దె సమా చెల్లించడానికి ఋణగ్రహీత అంగీకరిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న / అప్పగించిన సమయంలో సదరు ఆస్తి ఏ స్థితిలో వుంటే ఆ స్థితిలోనే డెలివరీ తీసుకున్నట్లు, (వాహనంలో వుంచిన పత్రాలు, పరికరాలతో సహా) ఋణగ్రహీత ధృవీకరిస్తున్నారు. ఆస్తి స్వాధీనానికి సంబంధించి గానీ, ఆస్తి ఏ స్థితిలో వుందన్న విషయంపై గానీ, సావిదానం / అప్పగింత సందర్భంగా వాహనంలో వున్న పత్రాలు, వస్తువులకు సంబంధించి ఋణ గ్రహీత ఎలాంటి వివాదం లేవనెత్తరు ఎలాంటి క్లెయిములు చేయరు.

14.6 పైన పేర్కొన్న ఏ కారణం లేదా బకాయిల చెల్లింపుల్లో ఋణగ్రహీత విఫలమైనపుడు సదరు ఆస్తిని ఋణదాత విక్రయం / బదిలీ చేయడానికి లేదా బహిరంగ వేలంలో లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా లేదా మరోవిధంగా విక్రయించడానికి ఋణదాతకు ఋణగ్రహీత తిరుగులేని హక్కు కల్పిస్తున్నారు. ఈ ఒప్పందం మేరకు ఋణదాతకు బకాయిలన్నింటినీ చెల్లించడానికి, విభాగించడానికి అంగీకరిస్తున్నారు.

14.7 ఈ ఆస్తి విక్రయం వల్ల ఋణదాతకు చెల్లించాల్సిన బకాయిలు, మొత్తం తగినంతగా సమకూరకపోతే అలాంటి పంపిణీవల్ల ఏర్పడే మిగతా బకాయి మొత్తాన్ని చెల్లించాల్సిన బాధ్యత ఋణగ్రహీతదే. ఋణదాతకు చెల్లించాల్సిన బకాయిలు పోను ఇంకా ఏమైనా మొత్తం మిగిలివుంటే, ఆ మొత్తాన్ని ఋణగ్రహీతకు చెల్లిస్తారు. ఈ అధికరణంలో పేర్కొన్న అంశాలు ఋణదాత సదరు ఆస్తి స్వాధీనం / విక్రయించడానికి గానీ లేదా ఋణగ్రహీతపై పూచీదార్లపై బకాయిలు రాబట్టుకునే చర్యలు ప్రారంభించడానికి గానీ హక్కుకు భంగం కల్గించవు.

14.8 సదరు ఆస్తి విక్రయానికి తీసుకునే క్రమం లేదా ఋణదాత తీసుకునే చర్యలపై ఎలాంటి అభ్యంతరాలు లేవదీసే అధికారం ఋణగ్రహీతకు లేదు. బకాయిలను రాబట్టుకునేందుకు ఋణదాత వేలం విక్రయ చర్యలు చేపట్టినపుడు ఎవరైనా బ్రోకర్ / వేలంగారు లేదా ఋణదాత ఇందుకోసం నియమించుకున్న వ్యక్తులు / సంస్థలు వేలం విక్రయాన్ని అమలు చేసేటపుడు సంభవించే నష్టానికి ఋణదాతలు ఎంతమాత్రం బాధ్యులు కారు.

14.9 ఈ ఒప్పందం లేదా ఏదైనా ఇతర ఒప్పందాలు / హామీ పూచీల ద్వారా లేదా చట్టపరంగా, నయత్వం ద్వారా ఋణదాతకు సంక్రమించిన హక్కులు ఈ కింద పేర్కొన్న వాటికి అదనం. ఆస్తి ఆచూకీ కనుగొనడం, స్వాధీనం చేసుకోవడం, గ్యారేజీ బాగు ఖర్చులు, రవాణా మరియు ఆస్తి విక్రయ ఖర్చులు, న్యాయపరంగా ఆయ్యే అన్ని రకాల ఖర్చులను ఋణగ్రహీత నుండి రాబట్టుకోవడానికి (పూర్తి పరిహార బాధ్యత ప్రాతిపదికపై లీగల్ ఖర్చులు సహా) ఋణదాత హక్కు కలిగి వుంటాడు.

14.10 భారత కాంట్రాక్టు చట్టం సెక్షన్ 151లో వున్న నిబంధనలతో నిమిత్తం లేకుండా, ఋణదాత లేదా వారి అధికృత ప్రతినిధులు, ఏజెంట్లు, అధికారులు, జామీనులు సదరు ఆస్తి వారి ఆధీనంలో వున్నపుడు సంభవించే నష్టాలు, డ్యామేజీ, లిమిటేషన్ లేదా తరుగుదలకుగానీ, హక్కులు అధికారాలు, పరిహారాలకోసం చర్యలు చేపట్టినా లేకపోయినా నష్టాలకు ఎంత మాత్రం బాధ్యులు కారు. అలాంటి నష్టం ఎంతైనా ఋణగ్రహీత ఖాతానుండి రాబడతారు.

## అధికరణం 15

**గ్యారంటీ**

15.1 ఋణదాతకోరుకుంటే ఆయనకు ఆమోదయోగ్యకంగా మూడవపార్టీ నుండి ఋణగ్రహీత, ఋణదాతకు గ్యారంగటీలను సమర్పించవలసివుంటుంది. ఋణదాత ఇచ్చిన పత్రంలో అదనపు పూచీగా ఈ గ్యారంటీలను ఇవ్వాలని వుంటుంది.

## అధికరణం 16

**ముందుచెల్లింపు**

16.1 రెండో షెడ్యూలులో పేర్కొన్న వ్యవధి కంటే ముందుగానే ఋణబకాయా మొత్తాన్ని చెల్లించదలచుకుంటే మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా ఋణగ్రహీత ఋణబకాయి మొత్తంతో బాటు సదరు తేదీనుండి ముందు చెల్లింపుచార్జీలను కట్టవలసి వుంటుంది. అలా నగదు చెల్లింపు లేదా చెక్కు మొత్తం అందిన తర్వాతే ముందు చెల్లింపు అమలులోకి వస్తుంది.

## అధికరణం 17

<u>సెక్యూరిటైజేషన్</u>

17.1 ఋణగ్రహీతకు ముందుగా తెలియజేయకుండా, రాతమూలక సమాచారం ఇవ్వకుండా సదరు ఆస్తిని విక్రయించడానికి, అప్పగించడానికి లేదా సదరు ఆస్తిని పూర్తిగా గానీ అందులో కొంత భాగాన్ని గానీ తాను సబబు అనుకున్న షరతుల మేరకు ఇతరులకు బదిలీ చేయడానికి ఋణదాత సంపూర్ణ హక్కు కలిగివున్నట్లు ఋణగ్రహృత అంగీకరిస్తున్నారు. ఋణగ్రహీత నుండి బకాయిలన్నీ రాబట్టడానికి కొనుగోలుదారు, అసైన్ లేదా వాహనబదలీ జరిగే వ్యక్తి తరపున 3వ పార్టీకి ఆస్తిని విక్రయించడానికి గల హక్కును ఋణదాత ఇందుమూలంగా అట్టిపెట్టుకుంటున్నారు. అలాంటి చర్య లేదా విక్రయం, అప్పగింత లేదా బదిలీకి ఋణగ్రహీత బద్ధులై వుండి, అలాంటి 3వ పార్టీని ఋణదాతగా అంగీకరించాలి. లేదా ఋణదాతతో కలిసి సంయుక్త ఋణదాతగా గుర్తించాలి. లేదా 3వ పార్టీతరపున ఋణదాత పూర్తి హక్కులను, అధికారాలను వినియోగించడానికి, అలా మిగిలిపోయిన బకాయిల మొత్తాన్ని అలాంటి 3వ పార్టీకి చెల్లించడానికి లేదా ఋణదాత సూచించిన మేరకు ఋణదాతకు గానీ, 3వ పార్టీకి గానీ అలాంటి చెల్లింపులు చేయడానికి గల హక్కును ఇందుమూలంగా ఋణగ్రహీత గుర్తిస్తున్నారు. చెల్లించవలసి వున్న ఋణబకాయి మొత్తానికి, 3వ పార్టీకి సదరు ఆస్తిని విక్రయించడం వల్ల వచ్చిన మొత్తానికి మధ్యగల తేడా డబ్బును 3వ పార్టీకి చెల్లించేందుకు ఋణగ్రహీత కట్టుబడి, ఇందుమూలంగా హామీ ఇస్తున్నారు. అలాంటి బకాయిలను ఋణగ్రహీతలనుండి రాబట్టే హక్కును 3వ పార్టీ కలిగివున్నారు.

## అధికరణం 18

<u>ఋణదాత ఏజెన్సీ నియామక హక్కు</u>

18.1 ఋణదాత తన హక్కులకు భంగం లేని రీతిలో ఈ ఒప్పందం ప్రకారం తనకు బకాయిపడి వున్న మొత్తాలను, వడ్డీ తదితర చార్జీలను స్వయంగా వసూలు చేసుకోవడానికి గానీ లేదా తన అధికారులు, ఉద్యోగుల ద్వారా గానీ ఒకరికంటే ఎక్కువమంది 3వ పార్టీలను తనకిష్టమైన వారిని నియమించుకోవడానికి గానీ, ఋణదాత తరపున బకాయి పడివున్న మొత్తాలు, వడ్డీ తదితర చార్జీలను వసూలు చేసుకోవడానికి 3వ పార్టీలకు హక్కు, అధికారం దఖలు పడిన సంగతి ఋణగ్రహీత ఇందుమూలంగా గుర్తిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా 3వ పార్టీలు ఋణగ్రహీత కార్యాలయానికి, ఇంటికి  బకాయిాల వసూలుకు సంబంధించిన నోటీసులు పంపడం లేదా బకాయిా మొత్తం వసూలు కోసం ఋణగ్రహీతను సంప్రదించడానికి, తదితర చర్యలు చేపట్టడానికి ఋణదాత ద్వారా అన్ని అధికారాలు దఖలు పడిన విషయాన్ని ఋణగ్రహీత ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.

## అధికరణం 19

<u>వసూలు క్లెయిమ్స్ మరియు నిర్దిష్ట హక్కు</u>

19.1 ఈ ఒప్పందంలో పేర్కొన్న అంశాలతో నిమిత్తం లేకుండా ఋణదాత తన అధీనంలోని ఋణగ్రహీత ఆస్తులన్నింటిపై నిర్దిష్ట హక్కు కలిగి వుంటారు. ఋణగ్రహీత నుండి తనకు బకాయిా వున్న మొత్తాలన్నింటిపై ప్రతివాదము / క్లెయిమ్ చేసే హక్కును ఋణదాత కలిగి వుంటారు. బకాయిల వసూలు కోసం ఋణగ్రహీతకు సంబంధించిన ఖాతాలన్నింటినీ కలిపివేసే హక్కును ఈ కింది విధంగా ఋణదాత కలిగివుంటారు.

19.2 ఈ ఒప్పందం ప్రకారం ఋణబకాయిా వాయిదాలు / చార్జీలు / ఫీజులు చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైతే, ఒప్పందం రద్దుకు ఋణదాతకు గల హక్కుకు భంగం లేని రీతిలో తనవద్ద ఋణగ్రహీత ఖాతాలో గల మొత్తాన్ని నుండి బకాయి మొత్తాన్ని వసూలు / క్లెయిము చేసుకోవడానికి ఋణదాతకు గల హక్కును ఋణగ్రహీత గుర్తించి అందుకు అంగీకరిస్తున్నారు.

## అధికరణం 20

<u>నోటీసులు</u>

20.1 ఋణగ్రహీత మరియు పూచీదార్లుంటే వారికి ఋణదాత కార్యాలయం నుండి వారి అధికారి సంతకంలో ఆయా నిర్దిష్టం కాలాల్లో జారీచేసిన సర్టిఫికెట్ లేదా పంపిన నోటీసులు పేర్కొన్న బకాయి మొత్తమే ఋణగ్రహీతల బకాయి వున్నారనడానికి తిరుగులేని నిర్దిష్ట సాక్ష్యం.

20.2 ఋణగ్రహీత చిరునామాలో ఏదైనా మార్పుంటే వారం రోజుల్లోగా ఋణదాతకు రాతమూలకంగా తెలియజేయాలి. ఈ ఒప్పందంలో పేర్కొన్న చిరునామాకు లేదా ఋణగ్రహీత ఇచ్చిన అడ్రసుకు రిజిష్టర్డ్ పోస్ట్ విల్ అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా లేదా పోస్టు కొరియర్ ద్వారా లేదా ఎలెక్ట్రానిక్ మెయన్ సర్వీసు ఫ్యాక్స్ ద్వారా పత్రాలను పంపడం జరుగుతుంది. రిజిష్టర్డ్ పోస్ట్ విల్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా పంపిన నోటీసులు, లేఖలు, తదితర పత్రాలు లేదా పోస్ట్ ద్వారా పంపిన పత్రాలు చిరునామాదారుకు పంపినవి 48 గంటలతర్వాత వారికి చేరినట్లుగా భావించడం జరుగుతుంది.

20.3 జరిపే అన్ని ఉత్తర, ప్రత్యుత్తరాలలో ఒప్పందం సంఖ్యను ఖచ్చితంగా రాయాలి.

20.4 ఈ ఒప్పందం ప్రవేశికలో ఋణదాత పేర్కొన్న చిరునామాకే, ఋణదాత ప్రస్తావించిన పార్టీల చిరునామాలకే అన్ని ఉత్తరాలను, లేఖలను పంపాలి.

## అధికరణం 21

<u>పాక్షిక అనర్హత</u>

21.1 ఈ ఒప్పందంలోని ఏ నిబంధన అయినా, ఏ వ్యక్తికైనా వర్తించని, ఊహించని ఏకారణంవల్లనైనా అనర్హత కలిగితే లేదా చట్టనియంత్రణలు, ప్రభుత్వ విధానంవల్ల అలాంటి నిబంధనలు వ్యక్తులకు వర్తించకపోతే, అనర్హతగా పరిగణించే ఊమించని పరిస్థితులు ఉత్పన్నమైతే, అలాంటి సందర్భాలలో ఈ ఒప్పందంలోని ప్రతి నిబంధన / షరతు చట్టం అనుమతించిన మేరకు చెల్లుబాటవుతుంది. అమలుకు వీలుగా వుంటుంది. ఈ ఒప్పందంలోని ఏ నిబంధన అయినా అనర్హతకు వీలు కల్పిస్తే, లేదా అనుకోని అసాధారణ పరిస్థితులు ఏర్పడితే అలాంటి నిబంధనల స్థానంలో చట్ట ప్రకారం అమలు చేయడానికి వీలైన నిబంధనలను, చెల్లు బాటయ్యేవాటిని, పరస్పరం ఆమోదయోగ్యకరమైన రీతిలో చేర్చడం జరుగుతుంది.

## అధికరణం 22

<u>చట్టం, పరిధి, మధ్యవర్తిత్వం</u>

22.1 ఎ)ఈ ఒప్పందంవల్ల తలెత్తే అన్ని వివాదాలు బేధాభిప్రాయాలు / తేడాలు / క్లెయిములు అది అమలులో వున్నపుడు లేదా ఆ తర్వాత తలెత్తే వివాదాలను 1996 ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ చట్టనిబంధనల ప్రకారం మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడం జరుగుతుంది. లేదా ఆ తర్వాత చేసిన సవరణల ప్రకారం పరిష్కరిస్తారు. లేదా ఋణదాత మేనేజింగ్ డైరెక్టర్ నియమించిన మధ్యవర్తికి నివేదించి పరిష్కరిస్తారు. ఈ ఒప్పందం ప్రకారం అలాంటి వివాదాల్లో మధ్యవర్తి ఇచ్చే తీర్పు / అవార్డు అంతిమం అందుకే ఋణగ్రహీత బద్ధులై వుండాలి.

బి) మధ్యవర్తిత్వం కార్యకలాపాలు జరిగే నగరం చెన్నై

సి) పైన పేర్కొన్న విధంగా నియమించిన మధ్యవర్తి  తాకట్టులో వున్న ఆస్తిపైన మరియు ఋణగ్రహీత తరపున ఇచ్చిన పూచీలపైన తీర్పు ఇచ్చే అధికారం కలిగి వుంటారు.

## అధికరణం 23

**మొత్తం ఒప్పందం**

23.1 ఈ ఒప్పందం (మొదటి మరియు రెండో షెడ్యూళ్ళతో సహా) ఋణదాత పేరిట ఋణగ్రహీత అందజేసిన లేదా అందజేసే పత్రాలను ఈ ఒప్పందంలోని అంశాలకు ఆయా పార్టీల మధ్య మొత్తం ఒప్పందంగా పరిగణించడం జరుగుతుంది.

## అధికరణం 24

**ఋణదాత - సమాచార వెల్లడి**

24.1 ఋణగ్రహీత గురించి ఋణదాత స్వయంగా గానీ లేదా వారు నియమించిన వ్యక్తులద్వారా గానీ ఋణగ్రహీత గురించిన సమాచారం తెలుసుకునే హక్కు కలిగివుంటాడని ఋణగ్రహీత గుర్తించి, అంగీకరిస్తున్నారు. క్రెడిట్ బ్యూరోకు గానీ లేదా తాను సరైన వారిన భావించిన వ్యక్తులు, సంస్థలకు గానీ ఋణగ్రహీతకు సంబంధించిన సమాచారాన్ని వెల్లడించే హక్కును ఋణదాత కలిగి వుంటారు. ఇలా ఋణదాత సమాచారం వెల్లడించడాన్ని ఏ విధంగా ప్రశ్నించబోనని, వివాదం లేవదీయబోనని ఋణగ్రహీత ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.

## అధికరణం 25

**కాలవ్యవధి మరియు ఒప్పందం పూర్తి (టెర్మినేషన్)**

25.1 ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన తేదీ నుండే అది అమలులోకి వస్తుంది. ఋణగ్రహీత మొత్తం ఋణ బకాయిలు, దానిపై వడ్డీ తదితర చార్జీలు ఇతర బకాయిలను ఋణదాతకు పూర్తిగా చెల్లించిన తర్వాతే ఒప్పందం కాలవ్యవధి పూర్తవుతుంది.

## అధికరణం 26

**ఇతర అంశాలు - వివిధములు**

**26.1 భాష**

పార్టీల మధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలకు ఆంగ్లభాషనే ఉపయోగించడం జరుగుతుంది.

**26.2 సవరణలు**

ఈ ఒప్పందం అధికరణం 2 (2.3)లో పేర్కొన్న విధంగా వడ్డీరేట్ల సవరణ మరియు అధికరణం2, (2-11)లో పేర్కొన్న విధంగా ఋణబకాయిల రీషెడ్యూలు అంశాలు మినహా ఈ ఒప్పందంలోని అంశాలను సవరించడానికి లేదా మార్పు / రద్దు చేయడానికి వీలులేదు. ఋణదాత, ఋణగ్రహీత పరస్పరం అంగీకరించి రాతమూలకంగా వుంటే తప్ప బద్ధులై వుండాల్సిన అవసరం లేదు.

**26.3 సంచిత (పోగైన) హక్కులు**

ఈ ఒప్పందంలో పేర్కొన్న విధంగా బకాయిల వసూళ్ళకు ఋణదాతకు అందుబాటులో వుండే హక్కులు / పరిహారాలు గానీ లేదా చట్టం, పౌరచట్టాలు, సివిల్‌లా, కామన్‌లా, కస్టమ్స్, వాణిజ్య చట్టాల ద్వారా సంక్రమించినవిగానీ సంచితమైనవిగా, ఏకకాలంలో విజయవంతంగా అమలు చేయవచ్చు. అవి ఒకదానికొకటి ప్రత్యామ్నాయంకాదు.

**26.4 ఋణ ఒప్పందం వల్ల ప్రయోజనం**

ఈ ఋణఒప్పందం సంతకాలు చేసిన వారందరికీ ఖచ్చితంగా వర్తిస్తుంది. అందుకు వారు బద్ధులై వుండాలి. ఒప్పంద బాధ్యస్వాములకు, వారి వారసులు, అడ్మినిస్ట్రేటర్‌లకు ఆయా సందర్భాలను బట్టి ఉపయోగపడుతుంది.

26.5 ఈ ఒప్పందం ప్రకారం ఋణదాతకు సంక్రమించిన హక్కులు, అధికారాలు, పరిహారాలు కోరే హక్కులను వినియోగించుకోవడంలో జాప్యం జరిగినా లేదా ఇతర ఒప్పందాలు లేదా పత్రాలవల్ల వచ్చిన హక్కులను ఋణదాత సకాలంలో వాడుకోకపోయినా, బకాయిల చెల్లింపుల్లో ఋణగ్రహీత వైఫల్యానికి మినహాయింపు ఇచ్చినట్లు కాదు. ఋణం చెల్లించకపోవడాన్ని, వైఫల్యాన్ని మినహాయింపు ఇచ్చినట్లుగా, ఈ జాప్యం వల్ల పరిగణించడానికి, భావించడానికి వీలులేదు. ఈ జాప్యం ఋణంవసూలు హక్కుకు, ఋణదాతకు గల అధికారం పరిహారంకోరే హక్కు కొనసాగుతాయి. అందుకు ఏమాత్రం విఘాతం కలుగదు. ఋణగ్రహీత ఋణబాధ్యత కొనసాగుతుంది.

26.6 ఈ ఒప్పంద ప్రకారం ఋణగ్రహీత ఋణబాధ్యత సంయుక్తము మరియు బహుళము.

## అధికరణం 27

**ఆమోదం - ఋణగ్రహీత ఈ క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు**

27.1 ఈ ఒప్పందం మొత్తాన్ని 1 నుండి 8 పేజీలలో పేర్కొన్న అంశాలను మరియు షెడ్యూలులో పేర్కొన్న వివరాలను చదివాను. ఒప్పందలోని అన్ని షరతులకు బద్ధుడను.

27.2 ఈ ఒప్పందం మరియు ఇతర పత్రాలలోని వివరాలను ఋణగ్రహీతకు ఆయనకు అర్ధమయ్యే భాషలో వివరించడం జరిగింది. అన్ని క్లాజుల మొత్తం అర్థాన్ని అవగాహన చేసుకున్నాను.

27.3 ఋణదాత అధికృత అధికారి ఈ ఒప్పందంపై సంతకం చేసిన నాటినుండి ఒప్పందం ఖరారైనట్లు మరియు ఆ తేదీ నుండి చట్టబద్ధంగా అమల ులోకి వచ్చినట్లు అంగీకరిస్తున్నాను.

నుండి                                                                                    తేదీ:

ఎం/ఎస్ హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి
చెన్నై - 600032

ప్రియమైన అయ్యలారా,

ప్రస్తావన    నా ఖాతాదారు కోడ్ :

ఋణఖాతా సంఖ్యలు :

ప్రస్తుతం తీసుకుంటున్న వాటితో సమా నా / మా స్వాధీనంలో వున్న వాహనాల వివరాలను ఈ కింద పొందుపరస్తున్నాము

| ఆస్తి వివరం / వర్ణన | | హెచ్ఎల్ఎఫ్ ఋణసాయంతో తీసుకున్న ఆస్తుల సంఖ్య | ఇతర సంస్థల ఋణసాయంతో తీసుకున్న ఆస్తులు | ఛార్జీలు లేని ఆస్తుల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|---|---|
| హెచ్‌సివి | | | | | |
| ఎంసివి | | | | | |
| ఎల్‌సివి | | | | | |
| ఇతర ఆస్తులు (రిగ్ కాంక్రీట్ మిక్సర్ మొ॥నవి | రిగ్స్<br>కాంక్రీట్ మిక్సర్<br>ట్రాక్టర్ | | | | |
| | **మొత్తం** | | | | |

కృతజ్ఞతలతో

మీ విశ్వాసపాత్రుడు

(ఋణగ్రహీత)

---

నుండి                                                                                    తేదీ:

ఎం/ఎస్ హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి
చెన్నై - 600032

ప్రియమైన అయ్యలారా,

నా ఖాతాదారు కోడ్ :

వాహనం వివరాలు :

వాహనం రిజిస్ట్రేషన్ సంఖ్య :

పైన పేర్కొన్న మేరకు పై వాహనాన్ని నేను / మేము మొదటిమార్పుగా మీ పేరిట తనఖా / కుదువ పెట్టినట్లు ఇందుమూలముగా ధృవీకరిస్తున్నాము. ఈ వాహనాన్ని నేను / మేము వ్యవసాయోత్పత్తుల రవాణాకు వాడతాము / వాడబోము

ధన్యవాదాలతో

మీ విశ్వాసి

(ఋణగ్రహీత)

ఏది వర్తించకపోతే ఆ పదం కొట్టేయండి.

నుండి

తేదీ:

ఎం.ఎస్ హిందుజా లేలాండ్ లిమిటెడ్
27ఏ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్
గిండీ, చెన్నై – 600032

అయ్యలారా,

ప్రస్తావన: ఋణొప్పందం సంఖ్య________________________________

నేను / మేము ____________________________________ వాహనం కొనగోలుకై రూ ______________________________

ఋణం కోసం____________________________________తేదీన మీకు సమర్పించిన దరఖాస్తు గురించి ప్రస్తావన. ఆ ఋణాన్ని మీరు మంజూరు చేసిన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాము. పైన పేర్కొన్న వాహనం కోసం, నేను / మేము హామీదారు సంతకాలతో సహా అవసరమైన ఋణదరఖాస్తు / హామీపత్రాలను సమర్పించాము.

శ్రీ / శ్రీమతి / ఎంఎస్ ________________________________________________________________________________

సదరు ఆస్తిని ______________________________________________ నుండి నేను / మేము కొనుగోలు చేయదలిచాము. సదరు ఆస్తి విలువ కోసం ఎ.ఎస్. ___________________________________ వారి పేరిట రూ ___________________ చెల్లింపు చేయవలసిందిగా నేను / మేము మిమ్మల్ని అభ్యర్ధిస్తున్నాము.

సదరు ఆస్తి / వాహనం ఇంజను, ఛాసిస్ సంఖ్య / వరుస సంఖ్యలు ఇన్వాయిస్ అందిన తర్వాత మీకు తెలియజేస్తాము. ఇన్వాయిస్ సమర్పించిన వెంటనే సదరు వివరాలను ఋణొప్పందం మొదటి షెడ్యూలులో మీరు నింపవచ్చు. ఋణ ఒప్పందం తేదీ తర్వాతే ఒప్పందం మొదటి షెడ్యూలు వివరాలు భర్తీ చేసినప్పటికీ ఋణ ఒప్పందం నియమనిబంధనలకు నేను / మేము కట్టుబడి వుంటాము

ధన్యవాదాలు

మీ విశ్వాసి
(ఋణగ్రహీత)

నుండి తేదీ:

వారికి

ప్రియమైన అయ్యలారా,
ప్రస్తావన: వాహనం / ఆస్తికి వర్తించే పాలసీ సంఖ్య ________________________________

రిజిస్ట్రేషన్ సంఖ్య

________________________________________

నేను / మేము ఈ రోజున, 27ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై – 600032 చిరునామాలో వున్న ఎం.ఎస్ హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థతో ఋణ ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాము.

ఋణ ఒప్పందం మేరకు ఋణదాత / తనఖా పెట్టుకున్న వారిగా ఎం.ఎస్. హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రయోజనాల / సంరక్షణకు మీ పాలసీలో అవసరమైన ఆమోదాన్ని / అంగీకారాన్ని చేర్చవలసిందిగా కోరుతున్నాము.

అంతేగాక వారి సూచనల మేరకు వారి తరపున ఋణం అందించే బ్యాంకర్ల ప్రయోజనాల ఆమోదాన్ని కూడా అందులో చేర్చవలసిందిగా నేను అభ్యర్థిస్తున్నాము

సదరు ఆస్తి/ వాహనం నష్టం లేదా కోల్పోఇయనా, దెబ్బతిన్నా వాటికి సంబంధించిన క్లెయిములన్నీ చేస్తున్నాము. (మరమ్మత్తులు, రీఇన్‌స్టాల్‌మెంట్ నష్టం వంటివి కాక ఇతరత్రా) హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సదరు ఆస్తి / వాహనం తాకట్టులో వున్నంతకాలం, సదరు ఒప్పదంలోని నిబంధనల మేరకు ఎంఎస్. హిందుజాఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించడానికి ఇందుమూలముగా మీకు అధికారాన్ని దఖలు పరుస్తున్నాము. పైన పేర్కొన్న పాలసీద్వారా రీఫండ్‌లు ఏమైనా వుంటే ఎంఎస్. హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌కు పైన పేర్కొన్న పాలసీ ద్వారా రీఫండ్‌లు ఏమైనా వుంటే ఎంఎస్ హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌కు చెల్లించాల్సిందిగా కోరుతున్నాము. సదరు ఆస్తి నష్టానికి సంబంధించిన చెల్లింపునకు వారిచ్చిన రసీదే ఆఖరి / చివరిదని నేను / మేము అంగీకరిస్తున్నాము.

మీ విశ్వాసి

ఋణగ్రహీత

నుండి తేదీ:

హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
27ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్
గిండీ, చెన్నై – 600032

ప్రియమైన అయ్యలారా,

ప్రస్తావన: ఋణఖాతాసంఖ్య

ఆస్తి: ఇంజన్ సంఖ్య: చాసిస్ సంఖ్య

తయారీదారు: మోడల్: రిజిస్ట్రేషన్ సంఖ్య:

పైన పేర్కొన్న ఆస్తి గురించి నేను / మేము మీతో ఋణ ఒప్పందం కుదుర్చుకున్నాము. ఋణ ఒప్పందం షరతుల ప్రకారం, ఋణ ఒప్పందం కాలంలో సదరు ఆస్తికి సంభవించే నష్టాలన్నింటికీ సమగ్ర పాలసీలో భాగంగా సదరు ఆస్తికి సమగ్ర బీమా కల్పించవలసిన బాధ్యత నాదే / మాదే ననే విషయం మాకు తెలుసు.

పైన పేర్కొన్న ఒప్పందం అమలులో వున్నంతకాలంలో, ఎలాంటి అతిక్రమణ, లోపం లేకుండా తదుపరి రెన్యువల్స్, మరియు నెలసరి వాయిదాలు / కంతులకు కూడా సత్వర, సమగ్ర బీమా వర్తించేలా బీమా ప్రీమియంను చేర్చవలసిందిగా కోరుతున్నాము. సదరు ఋణొప్పందం రెండోషెడ్యూలులో పేర్కొన్న గడువు తేదీలలో వాయిదాలు చెల్లించవగలము. అలా చెల్లించడంలో విఫలమైతే ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం అదనపు వడ్డీ విధింపు కోసం అలా చేర్చిన బీమా ప్రీమియం బకాయి వున్న అసలు మొత్తంలో అంతర్భాగం కాగలదు.

అయితే మీరు బీమాప్రీమియం మొత్తాన్ని వాయిదాలు / కంతులకు చేర్చకుండా మినహాయింపు ఇస్తే సకాలంలో బీమా నవీకరణకోసం మీరు ప్రీమియం చెల్లిస్తే, ఆ మొత్తాన్ని ఒక్క సారి మొత్తంగా గానీ లేదా వాయిదాలలో గానీ చెల్లించడానికి మీకు ఇందుమూలంగా నేను అధికారమిస్తున్నాను.

అంతేగాక మీకు నచ్చిన బీమా కంపెనీతో బీమా చేయించడానికి మీకు అధికారిమస్తున్నాను. మీ నిర్ణయానికి నేను బద్ధుడను. సకాలంలో బీమా చేయించడం ప్రాధమికంగా నా / మా బాధ్యత. సకాలంలో బీమా చేయించనందుకు / మొత్తం చెల్లించనందుకు కలిగే పర్యవసానాలకు మిమ్మల్ని నేను ఏ విధంగానూ బాధ్యుడిని చేయను.

ఈ లేఖ ఋణఒప్పంద పత్రంలో భాగం. అనుబంధం

కృతజ్ఞతలతో

మీ విశ్వాసి

ఋణగ్రహీత

నుండి తేదీ:

హిదుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
27ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్,
గిండీ, చెన్నై – 600032

ప్రియమైన అయ్యలారా,

ప్రస్తావన: ఋణ ఒప్పందం సంఖ్య : ________________________________

వాహనం విరవాలు : ________________________________

పైన పేర్కొన్న ఋణఒప్పందం ప్రకారం, ఒప్పందంలో పేర్కొన్న గడువు తేదీలలో నేను / మేము నెలవారీ వాయిదాలు / కంతులు చెల్లించగల వారమని ఇందుమూలముగా తెలియ జేస్తున్నాము. అయితే నేను / మేము......................... తేదీ నుండి చెల్లించవలసివున్న వాయిదాలు / కంతులను చెల్లించలేకపోయాము. ఫలితాంగా వాహనాన్ని మీరు ...................... తేదీన మీరు స్వాధీనం చేసుకున్నారు. / మేము మీకు స్వాధీనం చేశాము. నను / మేము ఖాతాలో బకాయి మొత్తాలను చెల్లించి వాహనాన్ని వాపసు తీసుకునే పరిస్థితిలో లేనందున, ఆ వాహనం ఎక్కడ వున్నా స్థితిలో దానిని మెరుగైన ధరకు విక్రయించవలసినదిగా నేను / మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. సదరు వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మీ పేరిట లేదా కొనుగోలు దారు పేరిట మార్పించుకునేందుకు వీలుగా ఫారం సంఖ్యలు 29 మరియు 30లలో తగు విధంగా సంతకాలు చేసి ఇందువెంట జతచేస్తున్నాము. మీ పేరిట లేదా కొనుగోలు దారు పేరిట సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారి నుండి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందడానికి వీలుగా ఆఫారాలలోని ఖాళీలలో వివరాలు తగువిధంగా భర్తీ చేసి రిజిస్ట్రేషన్ అధికారికి సమర్పించవలసిందిగా నేను / మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.

మీ విశ్వాసి

(ఋణగ్రహీత)

నుండి తేదీ:

1.

2.

హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
27ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్,
గిండీ, చెన్నై – 600032

ప్రియమైన అయ్యలారా,

| | | | |
|---|---|---|---|
| ప్రస్తావన : తయారీ ఆస్తి | : | మోడల్ | : |
| ఇంజన్ సంఖ్య | : | ఛాసిస్ | : |
| రిజిస్ట్రేషన్ తేదీ | : | | |

పైన పేర్కొన్న వాహనానికి ఋణ సౌకర్యాన్ని మంజూరు చేసినందుకు నేను / మేము మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. చెన్నైలోని మీ కార్యాలయానికి వచ్చి నేను / మేము ఋణఒప్పంద పత్రము మరియు సంబంధిత ఇతర పత్రాలపై సంతకం చేయగలవారము.

కృతజ్ఞతలతో

మీ విశ్వాసి

(ఋణగ్రహీత) హామీదారు

# ప్రామిసరీ నోటు

రోజు  నెల  సంవత్సరం

*రూ.* ______________________________

కోరిన వెంటనే నేను / మేము సమిష్ఠిగా మరియు వేర్వేరుగా మరియు బేషరతుగా ఎం.ఎస్ హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ నం1, సర్దార్ పటేల్ రోడ్, గిండీ, చెన్నై – 600032 మరియు 27ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై – 600032 లో గల కార్పోరేట్ కార్యాలయం వారికి గానీ లేదా వారు ఉత్తర్వు చేసిన వారికి గానీ రూ.............................................................................. రూపాయలు ............................................................................... మొత్తాన్ని వార్షికవడ్డీ ...................... ....................... శాతం కలిపి చెల్లించగలవారము. లేదా హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆయా సమయాలలో నిర్ణయించే వడ్డీరేట్ల మేరకు, తీసుకున్న మొత్తాన్ని నెలవారీ వాయిదాలలో నేను / మేము భేషరతుగా చెలిల ంచగలవారము. చెల్లింపుకోసం ప్రామిసరీ నోటు సమర్పణ, నోటింగ్, ప్రొటెస్ట్‌కు తిరుగులేని విధంగా మినహాయింపు ఇస్తున్నాము.

రెవిన్యూస్టాంప్ ............................................

హిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

అధికృత సంతకందారు

# ఋణఒప్పందం

ఈ ఋణ ఒప్పందం సంవత్సరం తేదీన

**వీరి మధ్య**

**మిందుజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిష్టర్డ్ ఆఫీసు నం. 1, సర్దార్ పటేల్ రోడ్, చెన్నై-600032 మరియు కార్పోరేట్ కార్యాలయం నం27ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై – 600032లో గలది. ఇకపై వీరిని “ఋణదాత”గా (ఆయా సందర్భాల్లో ప్రతికూలంగా వుంటే తప్ప వారివారసులు, అసైనులు సహా) వ్యవహరిస్తారు. వీరిని ఒక భాగం

**మరియు**

ఇకపై వీరిని “ఋణగ్రహీత”గా (ఆయా సందర్భాలకు విరుద్ధంగా వుంటే తప్ప అదే అర్ధంలో వారి చట్టపర వారసులకు మరియు ఆసక్తిగల ప్రతినిధులకు, అమలుదార్లకు, అడ్మినిస్ట్రేటర్లకు మరియు అసైన్‌లు సహా) ఇది మరో భాగం

**మరియు**

ఒక ఆస్తి / వాహనం కొనుగోలుకు ఋణసౌకర్యం కోసం ఋణగ్రహీత / గ్రహీతలు అభ్యర్ధన చేశారు. (ఇకపై దీనిని ఈ కింది మొదటి షెడ్యూల ఎలో పేర్కొన్న ప్రకారం “ఆస్తి”గా వ్యవహరిస్తారు. మరియు ఋణగ్రహీతలు చేసిన విన్నపాలు / అభ్యర్ధనల మేరకు వారికి ఈ క్రింద పేర్కొన్న షరతులు / నిబంధనల మేరకు ఋణసౌకర్యం కల్పించడానికి ఋణదాత అంగీకరించారు.

**ఋణగ్రహీతలు (లేదా)**
**ఋణదాత** **అప్పుతీసుకుంటున్న వారు**

# ఒప్పందం 1

ఏ దశలో అయినా వాయిదాలను / కంతులను తప్పుగా లెక్కించినట్లు కనుగొనడంతో సహా వాయిదా మొత్తాన్ని, దానిపై వడ్డీని మళ్ళీ లెక్కించేందుకు ఋణదాత హక్కుకు భంగంలేని రీతిలో వాయిదా మొత్తాన్ని నిర్ధారించడం జరుగుతుంది. 2వ షెడ్యూలులో పేర్కొన్న విధంగా వాయిదా మొత్తాలను చెల్లించాల్సి వుంటుంది.

బి) కాలమే / సమయమే ఈ ఒప్పందం ముఖ్యసారాంశమని ఋణగ్రహీత అంగీకరిస్తున్నాడు / సమ్మతిస్తున్నాడు.

సి) ఉత్పత్తిదారు / డీలర్లు ఋణగ్రహీతకు ఆస్తి పంపిణీ చేశాడా లేదా అనే అంశంతో సంబంధం లేకుండా లేదా ఋణగ్రహీత డీలర్ / ఉత్పత్తిఆరుడు ఎలాంటి వివాదాలు, నిరసనలు, ఫిర్యాదులు, సమస్యలు కలిగివున్నా, ఆస్తిపంపిణీకి సంబంధించి లేదా ఆస్తి గురించే ఋణగ్రహీతకు సమస్య వున్నాసరే, అలాంటి వివాదాలతో నిమిత్తం లేకుండా వాయిదాల చెల్లింపు ప్రారంభమై, కొనసాగుతుంది.

డి) నిర్ణీత తేదీలోగా క్రమం తప్పకుండా తన వాయిదా మొత్తాన్ని చెలి ంచాలని ఋణగ్రహీతకు ఎలాంటి నోటీసు, సమాచారం లేదా గుర్తు చేయడం జరగదు. వాయిదా మొత్తాన్ని సత్వరమే, నిర్ణీత తేదీలోగా చెల్లించవలసిన పూర్తి బాధ్యత ఋణగ్రహీతదే / అప్పుతీసుకున్నవారిదే.

ఇ) ఈ ఒప్పందం ప్రకారం / ప్రస్తుతం అమలులో వున్న చట్టాల ప్రకారం ఋణదాతకు గల హక్కులు, పరిహారం కోరే హక్కులకు భంగం కలుగని విధంగా, ఈ ఒప్పందం మేరకు ఋణం / అప్పు తీసుకున్న వారు ఋణదాతకు వాయిదా చెల్లింపులో జాప్యం చేస్తే మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా అంతవరకు బకాయి వున్న మొత్తంపై అదనపు వడ్డీ వసూలు చేసే హక్కు ఋణదాతకు వుంది. ఋణం, వడ్డీ, తదితర చర్జీలకు ఇది వర్తిస్తుంది. పైన పేర్కొన్న అదనపు చార్జీల హక్కులు అంశం, ఋణం మంజూరుకు, ఋణం వాయిదాకు విధిగా పాటించే బాధ్యతకు ఎలాంటి విఘాతం కల్గించదు.

ఎఫ్) చెల్లించవలసిన వాయిదా బకాయి మొత్తం లేదా వడ్డీ లెక్కింపుపై వివాదం లేవదీసిన ఋణగ్రహీతలకు వాయిదా మొత్తాన్ని నిలిపి వేసే హక్కుండదు.

# ఒప్పందం 2

**2.10: వాయిదా చెల్లింపు పద్ధతి**

ఎ) ఈ కింద పేర్కొన్న షరతులు మరియు నిబంధనలకు లోబడి కార్లు, జీపులకు సంబంధించిన వాయిదాలను (పోస్ట్‌డేటెడ్) ముందుచెల్లింపు తేదీలతో చెక్కులు, ఇసిఎస్ ద్వారా చెల్లించవచ్చు. ఇతర వాహనాలకు సంబంధించి (పోస్ట్‌డేటెడ్)ముందుతేదీలు వేసిన చెక్కులను, లేదా ఇసిఎస్, లేదా డిమాండ్ డ్రాఫ్టులు లేదా ఋణగ్రహీత స్వయంగా నగదును, రెండో షెడ్యూలులో పేర్కొన్న తేదీలలో ఆస్తి పంపిణీ చేసినా / డెలివరీ లేకపోయినా చెల్లించాల్సిందే. రుణాలను తిరిగి చెల్లించే కాలవ్యవధికి తాను ఖచ్చితంగా కట్టుబడి వుండటమే రుణం మంజూరుకు అవసరమైన నిబంధన అని ఋణగ్రహీత ధృవీకరిస్తున్నాడు / గుర్తిస్తున్నాడు.

బి) (పోస్ట్‌డేటెడ్) ముందు తేదీ వేసిన చెక్కులు మరియు తాను ఇచ్చిన బీమా ప్రీమియం చెక్కులను బ్యాంకులలో సమర్పించే తేదీల గురించి ఋణదాత ఋణగ్రహీతకు ఎలాంటి నోటీసు / రిమైండర్ / గుర్తుచేసే సమాచారం ఇవ్వరు.

సి) అధికరణం 2.10(ఎ) ప్రకారం ఋణగ్రహీత ఋణదాతకు ఇచ్చిన చెక్కులు / అన్ని చెక్కులు

1) ఋణదాతవద్ద పోగొట్టుకున్నా, చిరిగిపోయినా, ధ్వంసమైనా లేదా పొరబాటున కన్పించకపోయినా లేదా

2) ఋణగ్రహీత మరణించడం, దివాలాతీయడం, పిచ్చివాడవడం, సంతకం చేసిన వ్యక్తి / వ్యక్తులు చెక్కు జారీ చేసే హక్కుకోల్పోవడం వల్ల లేదా జారీ అయిన బ్యాంకులిక్విడేషన్, మారటోరియం వంటి సందర్భాల్లో చెక్కులు నగదుకు మార్చుకునే వీలులేనపుడు, లేదా ఋణదాత అధీనంలో వున్న చెక్కు పోగొట్టుకోవడం, పాడవడం లేదా కన్పించనపుడు సమాచారం ఋణగ్రహీతకు తెలిసినపుడు, అలాంటి చెక్కుల స్థానే 2.10(సి) (1)లో పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా చెక్కులు నగదు మర్చుకునే వీలు లేనపుడు ఋణగ్రహీత ఋణదాతకు అంగీకారయోగ్యకరమైన రీతిలో వారి ఆమోదంతో ఋణాలు తిరిగి చెల్లించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి వుంటుంది.

డి) ఋణదాత ఏ కారణంవల్ల అయినా నిర్ణీత తేదీలలో నగదుగా మార్చుకోవడానికి చెక్కులను సమర్పించకపోయినా ఋణాలు తిరగి చెల్లించాల్సిన బాధ్యత తగ్గదని ఋణగ్రహీత అవగాహన చేసుకుని అందుకు ఇందుమూలంగా సమ్మతి తెలియజేస్తున్నాడు. ఋణగ్రహీత ఋణదాతకు ఇప్పటికే ఇచ్చిన, లేదా ఇవ్వనున్న వాటిని నగదుగా మార్చుకోవడంలో జాప్యం, అలసత్వం లేదా నిర్లక్ష్యం వంటివి జరిగినా కారణం ఏదైనా సరే అందుకు ఋణదాత ఏ విధంగానూ బాధ్యులకారు.

ఇ) ఈ ఒప్పందం లేదా ప్రస్తుతం అమలులో వున్న చట్టనిబంధనల మేరకు హక్కులు, పరిహారాలకు భంగంకలుగని రీతిలో ముందు తేదీ వేసిన చెక్కులను నగదుగా మార్చుకోవడానికి బ్యాంకులలో సమర్పించినపుడు నగదు లేదనే కారణంగా చెక్కులను తిరస్కరిస్తే మొదట షెడ్యూలులో పేర్కొని విధంగా ఋణగ్రహీత ఫ్లాట్ ఛార్జీలను చెల్లించవలసి వుంటుంది. రెండోసారి చెక్కు తిరస్కరణకు గురైతే మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా అలాంటి చెక్కుపై అదనపు ఛార్జీలు విధిస్తారు. ముందుతేదీలు వేసిన చెక్కులు నగదు చెల్లించకుండా తిరస్కరణకు గురైతే (మొదట, 2వసారి బ్యాంకులో సమర్పించిన సందర్భాఅల్లో) ఎంత మొత్తం, అదనంగా వసూలు చేయాలో మొదటి షెడ్యూలులో పొందుపరచడం జరిగింది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం 1881, సవరణ జరిగి, ప్రస్తుతం అమలులో వున్న నిబంధనల మేరకు ఋణదాత ఇతర హక్కులకు భంగం కలగని రీతిలో ఈ ఒప్పందం మేరకు ఋణదాత చెక్కు నిరాదరణకు గురైనపుడు అదనపు చార్జీలు విధిస్తారు.

ఎఫ్) ముందు తేదీ వేసిన చెక్కుల రూపంలో వాయిదాల చెల్లింపు జరగనపుడు మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా ఆయా కాలాల్లో ఋణగ్రహీత విచక్షణ మేరకు మార్పు చేసిన రీతిలో ఋణగ్రహీత ఫ్లాట్ ఛార్జీలను చెల్లించాల్సి వుంటుంది.

జి) బయటి ప్రాంతాలనుండి చెక్కుల ద్వారా వాయిదాల చెల్లింపులు జరిగేటపుడు మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా ఆయా కాలాల్లో ఋణదాత విచక్షణ మేరకు చేసే మార్పులను బట్టి ఋణగ్రహీత చార్జీలు చెల్లించవలసి వుంటుంది.

హెచ్) ఈ ఒప్పందం షెడ్యూలు 1 ఎ లో పేర్కొన్న విధంగా ఋణగ్రహీత ప్రయాణపు ఖర్చులు మరియు ఇతర చార్జీలను చెల్లించాల్సి వుంటుంది.

ఐ) మొదటి షెడ్యూలు, మరియు షెడ్యూలు1 ఎలో పేర్కొన్న చార్జీలు మారుతూ వుంటాయి. ఋణగ్రహీతకు ఆమార్పులు తెలియజేస్తారు. తెలియజేసిన తేదీనుండి మార్పు చేసిన / సవరించిన చార్జీలు చెల్లించేందుకు ఋణగ్రహీత అంగీకరిస్తున్నారను.

**2.11 వాయిదాల్లో మార్పులు - మార్పుల మేరకు వాయిదాలు :- (రీషెడ్యూలు)**

ఆయా పరిస్థితులను బట్టి వాయిదాలలో మార్పులు, రీషెడ్యూలు చేసే హక్కును ఋణదాత కలిగివుంటాడు. తన పూర్తివిచక్షణాధికారంతో, ఋణగ్రహీతకు ముందుగా సమాచారం తెలియజేసి, రెండో షెడ్యూలులో పేర్కొన్న అంశాలతో నిమిత్తం లేకుండా వాయిదాల చెల్లింపుల్లో మార్పులు, మార్పుతేదీల మేరకు వాయిదాల (రీషెడ్యూలు) గురించి ఋణదాత నిర్ణయిస్తారు.

**2.12 ఋణగ్రహీత ఋణ బాధ్యత సంయుక్తము మిరయు బహుళం:-**

ఈ ఒప్పందం నియమనిబంధనలు, అందులో పేర్కొన్న షరతులకు లోబడి ఋణగ్రహీత వాయిదాలను, వడ్డీతో చెల్లించే బాధ్యత కలిగి వుంటాడు. ఈ ఋణం లేదా ఇతర రుణాలకు సంబంధించి ఋణగ్రహీత, ఋణదాతతో కలిసి ఒప్పందం, ఇతర పత్రాలపై సంతకాలు చేయాల్సి వుంటుంది. ఋణగ్రహీత సమిష్టి, బహుళ ఋణ బాధ్యత కలిగి వుంటాడు. ఫలితంగా ఒప్పందంపై సంతకాలు చేసిన వారినుండి, హామీదార్ల నుండి లేదా వారిలో ఏ ఒక్కరి నుండైన ఋణాల వాయిదాలను, వడ్డీ తదితర చార్జీలను వసూలు చేసే హక్కును ఋణదాత కలిగి వుంటాడు.

## అధికరణం 3 - భద్రత

3.1 ఈ కింద పేర్కొన్న నియనిబంధనలు, షరతులకు లోబడి ఋణదాత ఋణగ్రహీతకు ఋణసేకరణం కల్పించడానికి సమ్మతించారు. ఇందుకుగాను ఋణం తీసుకున్న ఆస్తిని, అన్ని అనుబంధ పరికరాలు, మార్పులు లేదా భవిష్యత్తులో చేసే మెరుగుదల, మార్పులు, చేర్పులతో కలిసి ఋణదాతకు తాకట్టు పెట్టడానికి అంగీకరిస్తున్నారు. మొదటి షెడ్యూలులో పేర్కొన్న విధంగా తీసుకున్న రుణానికి మార్పులు చేర్పులు చేసిన ఆస్తిని, (భవిష్యత్ వాటాలోనికి) తాకట్టుపెడుతున్నారు. ఇందుకు సంబంధించి ఋణగ్రహీత జతచేసిన అనుభంధంకే ఋణదాతకు సదరు ఆస్తిపై తిరుగులేని హక్కుత కల్పిస్తూ 'పవర్‌ఆఫ్‌అటార్నీ' పత్రంపై సంతకంచేశారు. ఈ ఆస్తిపై హక్కుకోసం ఋణదాతకు అవసరమైన అనుబంధపత్రాలు, తదితరాలును సంతకాలతో చేసి ఇవ్వడానికి ఋణగ్రహీత సమ్మతిస్తున్నారు.

3.2 ఈ ఒప్పందంపై సంతకం చేసిన వెంటనే లేదా ఆస్తి పంపిణీ / డెలివరీ ఏది ముందైతే అది తాకట్టు అమలవుతుంది.

3.3 అధికరణం 3.1లో ఋణగ్రహీత అంగీకరించిన లేదా కల్పించిన బాధ్యత అనేది పూచీగా అమలులో వుంటుంది. మంజూరు చేసిన లేదా చేయనున్న ఋణబకాయిలు పూర్తిగా చెల్లింపు జరిగే వరకు ఋణగ్రహీత క్రమేనా అన్ని ఫీజులు, వడ్డీలు, ఖర్చులు, వ్యయాలు ఋణదాతకు బకాయి వున్న డబ్బు పూర్తిగా చెల్లింపు జరిగేవరకు ఋణగ్రహీతపై ఈ ఋణ బాధ్యత అమలులో వుంటుంది.

3.4 ఈ ఒప్పందం మేరకు ఋణ గ్రహీత కల్పించిన / ఇచ్చిన పూచీ / భద్రత పూర్తయినట్లు ఋణదాత ధృవీకరించే వరకు అప్పు తీసుకున్న వారి ఋణ బాధ్యత కొనసాగుతుంది. దివాలా తీయడం ఋణదాతతో ఏర్పాటు, మానసికవైకల్యం, లేదా అంగవైకల్యం రద్దు/ముగింపు చేయడం స్వచ్ఛందంగా గానీ లేదా మరో విధంగా గానీ లేదా విలీనం / కలిసిపోవడం, పునర్నిర్మాణం, యాజమాన్యాన్ని మరొకరు తీసుకోవడం, రద్దు, జాతీయకరణ (ఆయాసందర్భాలను బట్టి) వంటివి జరిగినా ఋణగ్రహీత 'బాధ్యత'కు ఎలాంటి విఘాతం/ఆటంకం కలుగదు. బాధ్యత పూర్తయినట్లు కాదు.

3.5 ఆస్తిని డెలివరీ / పంపిణీ చేయకపోయినా, ఈ ఒప్పందంపై సంతకాలు జరిగి అమలులోకి వచ్చినపుడు ఋణగ్రహీత పేరుతో వాహనం రిజిష్టర్ కాకపోయినా, అలాటి సమయాలలో లభ్యంకాని వాహనం వివరాలను అలాంటి పంపిణీ లేదా రిజిస్ట్రేషన్‌కు వారంరోజుల్లోగా ఋణగ్రహీత / కొనుగోలుదారు రాతమూలకంగా తెలియజేయాలి. అలాంటి వివరాలను ఈ కింద పేర్కొన్న షెడ్యూలులో అంతర్భాగంగా ఒప్పందం అమలులో భాగంగా పరిగణించాలి / చదువుకోవాలి. ఈ ఒప్పందం అమలు సమయంలా అలాంటి ఆస్తి వివరాలు తెలియలేదని లేదా అందులో కొంతభాగం వివరాలు తెలియజేయలేదనే వాదన లేవనెత్తబోనని ఋణగ్రహీత అంగీకరిస్తున్నారు. వివరాలు తెలియజేయనందున తన బాధ్యత అమలులోకి రాదని, అది లోపభూయిష్టమని, లేదా చెల్లదని లేదా అది ఏ విధంగానూ అమలు చేయడానికి వీలులేదనే వాదన తీసుకురాబోమని ఋణగ్రహీత అంగీకరిస్తున్నారు.

3.6 సంబంధిత అధికారి నిర్దేశించిన గడువులోగా ఋణగ్రహీత వాహనం రిజిష్టర్ చేసుకోవాలి.

3.7 ఆస్తి / ఆస్తులకు సంబంధించిన వివరాలన్నీ తనకు తెలుసునని ఋణగ్రహీత ఇందుమూలంగా ధృవీకరిస్తున్నారు.

3.8 తీసుకున్న ఋణానికి దానిపై వడ్డీకి పూచీగా / భద్రతగా ఋణగ్రహీత ప్రామిసరీ నోటు రాసి ఇచ్చారు.

3.9 ఋణదాత తన పూర్తి విచక్షణమేరకు ఋణగ్రహీతనుండి తాను అవసరమనుకున్న మూడోపార్టీ గారంటీలను, అదనపు సెక్యూరిటీలను కోరవచ్చు. అలాంటి సందర్భాలలో ఋణగ్రహీత అదనపు సెక్యూరిటీలను ఇవ్వాల్సివుంటుంది. ఇందుకు సంబంధించి ఋణగ్రహీత కోరిన ఒప్పందాలను, హామీలను, పత్రాలను పవర్ ఆఫ్ అటార్నీలను అందజేసి వాటిని అమలు చేయవలసివుంటుంది. ఈ ఒప్పందం ప్రకారం తీసుకున్న ఋణమొత్తాన్ని పూర్తిగా చెల్లించినట్లు రుణదాత ధృవీకరించేవరకు ఋణగ్రహీత మధ్యలో ఋణాలు చెల్లింపునకు సంబంధించిన ఒప్పందాలను, కాంట్రాక్టులను, ఇచ్చిన పూచీ / హామీలను పత్రాలను రద్దు చేసుకోవడానికి వీలు లేదు.

## అధికరణం 4

**చెల్లింపుల పంపిణీ లేదా విభాగింపు**

4.1 రుణ ఒప్పందం ప్రకారం, బకాయిల చెల్లింపునకు సంబంధించిన ఋణగ్రహీత ఇచ్చిన పూచీ/హామీలపై, తనకు రావలసిన బకాయిల మొత్తాలను తాను అనుకున్న రీతిలో విభాగించే హక్కు ఋణదాత ఈ కింది పద్ధతిలో కలిగి వుంటాడు.

1) ముందు చెల్లింపుపై ప్రీమియం
2) వ్యయాలు, చార్జీలు, ఖర్చులు మరియు ఇతర డబ్బులు.
3) వ్యయం, ఛార్జీలు, ఖర్చులు తదితర డబ్బులపై వడ్డీ
4) సర్వీసు ఛార్జీలు
5) రుణఒప్పందం ప్రకారం చెల్లించవలసిన వడ్డీ ఏదైనా అదనపు వడ్డీతో సహా
6) రుణ ఒప్పందం ప్రకారం చెల్లించవలసిన అసలు మొత్తం వాయిదా బకాయిలు.
7) ఇతర ఒప్పందాల ప్రకారం చెల్లించవలసిన బకాయిలు తిరిగి చెల్లింపు, టైరు ఫైనాన్స్, ఫ్లీట్‌కార్డు సౌకర్యం. ఇన్సూరెన్స్ ఫైనాన్స్ వంటివి. ఆ ఒప్పందాల ప్రకారం ఋణగ్రహీత లేదా హామీదారు అనే అంశంతో సంబంధం లేకుండా

## అధికరణం 5

**ఆస్తివ్యయంలో ఋణగ్రహీత వాటా చెల్లింపు**

5.1 రుణదాత ఋణం పంపిణీచేయడానికి ముందే రుణగ్రహీత ఆస్తికి సంబంధించ వాటా మొత్తాన్ని డీలర్లు / ఉత్పత్తిదార్లు ఇతర వ్యక్తులకు చేసిన చెల్లింపు పత్రాలను, ప్రొఫార్మా ఇన్వాయిస్‌ను రుణదాతకు సమర్పించాలి.

## అధికరణం 6

**రుణ పంపిణీకి షరతులు**

6.1 రుణ ఒప్పందం మేరకు ఈ కింద పేర్కొన్న షరతులకు లోబడి రుణపంపిణీలకు సంబంధించి రుణదాత బాధ్యత వుంటుంది.

ఎ) అధికరణం3లో పేర్కొన్న విధంగా ఋణదాత పేరిట ఆయనకు సంతృప్తి కల్గించే రీతిలో రుణగ్రహీత భద్రత (సెక్యూరిటీ) / హామీ కల్పించి, గ్యారంటీలను సమర్పించి రుణమొత ఆతనికి సంబంధించి ప్రామిసరీనోటును, అవసరమైన ఇతర పత్రాలన్నీ సమర్పించవలసివుంటుంది.

బి) రుణగ్రహీత ఋణచెల్లింపులలో వైఫల్యం చెందకుండా వుండటం.

సి) ఈ ఒప్పందం మేరకు రుణగ్రహీత తన బాధ్యతను నిర్వహించడానికి వీలులేని అసాధారణ పరిస్థితులు లేదా ఇతర పరిస్థితులు సంభవించకుండా వుండటం.

## అధికరణం 7

7.1 ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి, దానిని అమలుచేయడానికి రుణ గ్రహీత న్యాయపరంగా తగిన సామర్థ్యం కలిగి వుండాలి. ఒప్పందంలో పేర్కొన్న బాధ్యతలను నిర్వహించకుండా / అమలు చేయకుండా చట్టపరంగా, న్యాయపరంగా, తీర్పులు, డిక్రీలు, కూలింగ్, కాంట్రాక్టు తదితర అంశాల వారీగీ రుణ గ్రహీతను నిరోధించే / అడ్డుకునే విధంగా వుండరాదు. సంతకాలు జరిగిన వెంటనే రుణ గ్రహీతపై ఈ ఒప్పందం చట్టబద్ధంగా అందుబాటులోకి వస్తుంది. ఒప్పందంలో భాగస్వామిగా వున్న ఋణగ్రహీతపై ఒప్పందం అమలులోకి వస్తుంది. చట్టపరమైన నిబద్ధత వెంటనే అమలులోకివస్తుంది.

7.2 తాకట్టుపెట్టిన ఆస్తిపై ఏలాంటి ఎన్‌కంబరెన్స్, పరాధీనత లేదా ధారణాధికార హక్కులుండరాదు.

7.3 తాకట్టు ఆస్తిపై సహసంబంధింత పత్రాలను కలిగి వుండాలి. ఋణగ్రహీత ఈ ఒప్పందాన్ని పూర్తి అమలు చేయడానికి అవసరమైన అన్ని అనుమతులు, ఆమోదాలు, సమ్మతులు, లైసెన్సులు, పర్మిషన్లు పొందివుండాలి. ఋణగ్రహీత తాను చట్టబద్ధంగా చెల్లించవలసి వున్న అన్ని పన్నులు, బకాయిలు చెల్లించివుండాలి. సదరు ఆస్తిపై ఏ వ్యక్తి నుండి డిమాండు, క్లెయిము, నోటీసులు పొందివుండరాదు.

7.4 ఈ ఒప్పందం అమలులో వున్న కాలంలో వాహనాలను నడిపై డ్రైవర్ తగిన డ్రైవింగ్ లెసెన్స్ కలిగి వుండేలా రుణగ్రహీత అన్ని సందర్భాలలో జాగ్రత్తలు తీసుకోవాలి.

7.5 రుణగ్రహీతపై సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి దావాలు (సూట్) చర్యలు, క్లెయిములు వుండరాదు లేదా అవి వేయడానికి (సివిల్, క్రిమినల్ తదితర ) సిద్ధంగా వుండరాదు.

## అధికరణ 8

### ఋణగ్రహీత హామీలు / హామీలు

**రుణం తీసుకున్న వ్యక్తి :-**

ఎ) ఈ ఒప్పందం మొదట షెడ్యూలులో పేర్కొన్న విధంగా నిర్దిష్ట ప్రయోజనం కోసమే మొత్తం రుణాన్ని వాడుకోవాలి.

బి) ఒప్పందం పూర్తి చేయడంలో జాప్యానికి కారణమైన పరిస్థితులు, ఘటనల గురించి వెంటనే తెలియజేయాలి.

సి) చట్టపరమైన అన్ని నియమనిబంధనలకు ఖచ్చితంగా, నిర్ణీత కాలవ్యవధిలో కట్టుబడి వుండాలి. సదరు ఆస్తిపై విధించిన అన్ని ఛార్జీలను చెల్లించాలి. సదరు ఆస్తిపై వాడకం, కార్యకలాపాలు / నిర్వహణ, అందువల్ల వచ్చే రుణబాధ్యతలకు పూర్తిగా ఆయనే బాధ్యుడు.

డి) రుణదాత ఆమోదించిన బీమా సంస్థతో సదరు ఆస్తిపై అన్నివేళల తగువిధంగా, సక్రమంగా బీమా చేయించాలి. అన్ని ప్రమాదాలు, కల్లోలాలు, పౌర సమాజంలో అలజడులు, వరదలు మరియు సదరు ఆస్తికి కలిగే నష్టభయాలు, 3వ పార్టీపై అపరిమిత రుణబాధ్యత రిస్కులు వంటి వాటితో సహా ఋణమొత్తానికి హామీ / భద్రత కల్పించే విధంగా, అలాంటి నష్టం జరిగినపుడు ఋణదాతను బీమా పరిహారం పొందే లబ్ధిదారుగా పేర్కొనేలా బీమా వుండాలి.

ఇ) భూకంపాలు, వరదలు, టైఫూన్ వంటి తుఫాన్‌లు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు, దైవఘటనలు సంభవించినపుడు, చోరీలు దొంగతనాల వంటివాటివల్ల జరిగిన ఆస్తినష్టం, దెబ్బతినడం, అందువల్ల తనకు కలిగిన కష్ట నష్టం గురించి ఋణగ్రహీత ఋణదాతకు వెంటనే సమాచారం అందించాలి.

ఎఫ్) ఈ ఒప్పందం అమలుకు అవసరమైన అన్ని అనుమతులు, ఆమోదాలు, సమ్మతులు, లైసెన్సులు, పర్మిషన్లు పొందడానికి తాకట్టు ఆస్తిపై సహసంబంధహామీపత్రాలు మరియు అవసరమైన అన్ని పత్రాలు అందజేయడానికి, అవసరమైన చర్యలన్నీ తీసుకోవాలి

జి) ఋణదాతనుండి రాతపూర్వక అనుమతి లేకుండా సదరు ఆస్తి విక్రయం, లీజు, బదిలీ, బాధ్యత కల్పించడం, తాకట్టు పెట్టడం, ఏవిధమైన రీతిలోనూ ఆస్తి ఎంకంబరెన్స్ కల్పించడం గానీ, అధీనంలోని ఆస్థిని కొంతభాగం ఇతరులకివ్వడంగానీ చేయరాదు. ఈ నిబంధనలను కాదని సదరు ఆస్తిని ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ పరులకు బదిలీ చేయడం నేరపూరిత విశ్వాస ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇందుకు సంబంధించి రుణదాత రుణం తీసుకున్న వ్యక్తిపై / వ్యక్తులపై మోసం కేసుపెట్టి, నేరంచేసినట్లు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయించి తగు క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. తాకట్టు పెట్టిన ఆస్తులు అనుభవదారు హోదాలో ఋణగ్రహీత ఆధీనంలో వుంటాయి.

హెచ్) ఋణం ఇంకా తీర్చవలసివున్న సమయంలో సదరు ఆస్తిని సక్రమంగా సరైన స్థితిలో వుంచి ఋణగ్రహీత అవసరమైన మరమ్మత్తులు, అవసరమైన చేర్పులు, మెరుగుదలలు చేయాలి.

ఐ) ఋణగ్రహీత తాను తీసుకున్న అప్పు తీర్చడంలో భాగంగా ఇచ్చిన ముందు తేదీ చెల్లింపు చెక్కులను రుణదాత చెల్లింపుకోసం బ్యాంకుకు సమర్పించినపుడు తన ఖాతాలో తగిన నగదు నిల్వ వుండేలా జాగ్రత్త వహించాలి.

జె) భారత ప్రభుత్వానికి చెల్లించవలసిన ఆదాయపు పన్ను, అన్ని ఇతర అన్ని పన్నులు మరియు రెవెన్యూ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు చెల్లించాల్సిన పన్నులు, సెస్సెల చెల్లింపులను కొనసాగించాలి. ప్రస్తుతానికి సదరు ఆస్తులపై పన్నులు, రెవెన్యూ బకాయిలేవీ లేవు.

కె) ఆస్తి కొత్తవాహనమైన 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం సదరు వాహనాన్ని సంబంధిత అధికారివద్ద రిజిష్టరు చేయించాలి. రిజిష్టరు పత్రంలో ఋణదాత పేరిట వవరాలు నమోదు చేయించి, ఆమోదించాలి. కల్పించిన వాహనాలకు, కల్పించబోయే వాహనాలకు తాకట్టు బాధ్యత వహించాలి. ఆస్తి వాడిన వాహనమైతే ఋణగ్రహీత వాహనం ఆర్‌సి పుస్తకంలో ఆ వాహనం ఋణదాత వద్ద తాకట్టులో వున్నట్లు వివరాలు పొందుపరచి ఆమోదం పొందాలి.

ఎల్) ఋణం తీసుకున్న వాహనం / వాహనాలు డెలివరీ తీసుకన్నపుడు సంబంధిత వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రతిని ఇవ్వాలి.

ఎం) ఆస్తి వాహనమైనందున సంబంధిత వాహనం రిజిస్ట్రేషన్ పుస్తకం నకలుకోసం దరఖాస్తు చేయరాదు. దరఖాస్తును ఋణదాతకు వాహనాల బాధ్యత ఆమోదం కోసం సమర్పించాలి.

ఎన్) ఆస్తిచోరీ అయినా, నష్టం కలిగినా ఆ విషయం రాత మూలకంగా రుణదాతకు తెలియజేయాలి. ఇలాంటి సందర్భాలలో సదరు ఆస్తి నష్టంలోసం బీమా కోసం క్లెయము దరఖాస్తు చేయాలి. లేదా ఆస్తి రిజిస్ట్రేషన్ పుస్తకం పోయినా, నష్టం కలిగినా, కన్పించకపోయినా, ఆస్తి బీమా పాలసీ పోయినా 3 పనిదినాలలో క్లెయిముకోసం చేసిన దరఖాస్తు వివరాలు తెలియజేయాలి. అలాంటి సందర్భాలలో ఈ ఒప్పందం ప్రకారం తన హక్కులకు భంగం కలుగని రీతిలో ఋణదాత తన ప్రయోజనాల పరిరక్షణకోసం ఋణగ్రహీత చేపట్టవలసిన చర్యలను తెలియజేయాలి.

ఒ) తాకట్టులో వున్న ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి, మున్సిపల్ కార్పొరేషన్‌కు, ప్రాంతీయ రవాణా సంస్థకు లేదా ఇతర సంస్థలకు ప్రస్తుతం అమలులో వున్న, భవిష్యత్‌లో మారే పన్నులు, రేట్లు మదింపులు, సెస్సులు, రుణగ్రహీత చెల్లించాలి. ఋణదాత కోరిన వెంటనే ఇలాంటి పన్నుల చెల్లింపులకు సంబంధించిన రసీదులను ఋణగ్రహీత అందజేయాలి.

పి) తాకట్టులో వున్న ఆస్తికిగానీ లేదా అందులోని కొన్ని భాగాలకు గానీ నష్టం జరగకుండా చూడాలి. ముందుగా రాతమూలకంగా ఋణదాత అనుమతి లేకుండా పూచీ / భద్రలకు నష్టం / విఘాతం వాటిల్లే చర్యలకు పాల్పడరాదు. సదరు ఆస్తిని ప్రత్యక్షంగా, పరోక్షంగా బదిలీ చేయడాన్ని నేరపూరిత విశ్వాసఘాతుకంగా పరిగణిస్తారు. పైగా అలా చేసిన ఋణగ్రహీతపై చీటింగ్ (మోసం) కేసు పెడతారు. ఋణదాత అవసరమనుకుంటే ఋణగ్రహీతపై క్రిమినల్ ఫిర్యాదు చేసి, ఎఫ్‌ఐఆర్ నమోదు చేయించి తదుపరి చర్యలు చేపడతారు.

క్యూ) ఇప్పటికే ఇచ్చిన సెక్యూరిటీ / పూచీని ధృవపరచేందుకు ఋణదాత కోరిన రీతిలో పూచీను మరింత మెరుగుపరిచే, సదరు ఆస్తిపై హక్కు పరిహార ప్రత్యామ్నాయాలు కల్పించే పత్రాలను ఋణగ్రహీత తన స్వంత ఖర్చులతో ఋణదాతకు అందించాలి.

ఆర్) నష్టభర్తీకి, ఋణదాతకు నష్టభర్తీకి అంగీకరించి, అన్ని వ్యయాలు, ఖర్చులు క్లెయిములు, చర్యలు (ప్రమాదాలు, నష్టం, తదితర వైపరీత్యాలు వాటిల్లినపుడు 3వ పార్టీ ఋణబాధ్యత సహా) వాటివల్ల ఋణదాతపై భారం పడకుండా చూడాలి. న్యాయపరమైన ఖర్చులు, ఫీజు, స్వాదీన ఖర్చులు, బీమా మరియు ఆస్తి అమ్మకానికి సంబంధించిన ఖర్చులన్నీ ఋణగ్రహీతే భరించాలి. ముందు తేదీ వేసిన చెక్కుల ద్వారా బకాయిల చెల్లింపు జరగనపుడు, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం క్రింద, సొమ్మువసూలుకు, క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ తదితర సంస్థలద్వారా చేపట్టేందుకు ఋణదాతకు అయ్యే ఖర్చులన్నింటినీ ఋణగ్రహీతలే భరించాలి. ఇలాంటి ఖర్చుల బాధ్యత అప్పు తీసుకున్న వారిదే.

ఎస్) ఋణదాత ఆయా సమయాలలో తెలియజేసే నియమనిబంధనలను ఋణగ్రహీత పూర్తిగా అవగాహన చేసుకునేలా చూడాలి.

## అధికరణం 9

**ఆస్తి ధరల సవరణ**

9.1 ఈ ఒప్పందంపై సంతకాలు చేశాక సదరు ఆస్తి ధరను పెంచితే, అలా సవరించిన / పెంచిన ధరలలో తేడా మొత్తాన్ని ఋణగ్రహీతే చెల్లించాలి. అలాంటి ఆస్తి సమకూర్చుకోవడానికి పెంచిన ధరలో లేదా భరించే బాధ్యత ఋణగ్రహీతదే. అలా పెరిగిన ఆస్థి ధరలు చెల్లించడానికి ఋణదాత ఎలాంటి ఋణం ఇవ్వరు. ఋణదాతకు అలాంటి బాధ్యత వుండదు. అలాంటి సందర్భాలలో ఇలాంటి ఋణ లావాదేవీలను ఋణదాత రద్దుచేసుకోవచ్చు. డీలరు / ఉత్పత్తి దారుడు చెల్లించిన బుకింగ్ ధరను, ఈ ఒప్పందంలోని ఇతర నిబంధనలకు భంగం లేని రీతిలో ఆ మొత్తాల ను వాపసు తీసుకునే హక్కు ఋణదాతకు ఉంటుంది.

## అధికరణం 10

**డెలివరీ**

10.1 ఉత్పత్తి దారు (డీలరు) ఇతర వ్యక్తుల నుండి ఆస్తిని డెలివరీ తీసుకునే బాధ్యత పూర్తిగా ఋణగ్రహీతదే. ఆస్తి లేదా వాహనం ఫిట్‌నెస్, నాణ్యత పరిస్థితిని తనిఖీ చేసి తీసుకునే బాధ్యత ఋణగ్రహీతదే. ఆస్తిని డెలివరీ తీసుకోగానే ఋణగ్రహీత ఆ విషయం ఋణదాతకు తెలియజేయాలి.

10.2 ఉత్పత్తిదారు / డీలరు / ఇతర వ్యక్తులు, సంస్థల నుండి ఆస్తి డెలివరీలో జాప్యానికి ఋణదాతకు ఎలాంటి బాధ్యత లేదనే సంగతి ఋణగ్రహీత గుర్తించి, అంగీకరించాలి. ఏదైనా డేమరేజ్ వ్యయం, ఆస్తికి సంబంధించిన నాణ్యత, ఆస్తి పరిస్థితి, ఫిట్‌నెస్ వంటి విషయాలలో ఋణదాతకు ఎలాంటి బాధ్యత వుండదు. అలాంటి బాధ్యత నుండి ఋణదాతకు ఋణగ్రహీత మినహాయింపు కల్గిస్తున్నారు. ఆస్తి డెలివరీ చేయలేదని గానీ లేదా మరే ఇతర కారణంతోగానీ అలాంటి సాకులతో గానీ నిర్ణీత ఋణవాయిదాల మొత్తాల చెల్లింపుకు ఋణగ్రహీత నిలిపివేయడానికి వీలులేదు.

## అధికరణం 11

భీమాపాలసీ షరతులు, నిబంధనలకు విరుద్ధంగా ఆస్తిని తానుగానీ, తన సేవకుల ద్వారా లేదా ఏజెంట్ల ద్వారా అనుమతి లేని ఇతర ప్రయోజనాల కోసం వాడుకోబోనని రాతమూలకంగా హామీ ఇవ్వాలి. / ఇస్తున్నారు. బీమా చెల్లకుండా చేసే చర్యలకు అనుమతించరు. ముఖ్యంగా ఆస్తిని / వాహనాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, అటవీ, ఎక్సైజ్, కస్టమ్స్, సేవ్‌టాక్స్, మధ్యనిషేధం, మాదకద్రవ్యాలు, రైల్వేఆస్తులు, ఆక్రమాస్తులు, స్వర్ణనియంత్రణకు విరుద్ధంగా ఎలాంటి సరుకులు, వస్తువుల రవాణాకు వాడరాదు. ఎలాంటి చట్టవిరుద్ధ, అక్రమకార్యకలాపాలకు పాల్పడరాదు. అలాంటి చట్ట వ్యతిరేక చర్యల వల్ల వాహనవాడకంవల్ల ఋణదాత ఆస్తికి కలిగే నష్టాలకు ఋణగ్రహీతే బాధ్యత వహించాలి. ఈ ఒప్పదంలో పేర్కొన్న ప్రకారం ఋణదాతకు తెలియజేసిన రీతిలో, అలాంటి అనవసరాలకోసమే ఆస్తిని తన సొంతవ్యయం, ఖర్చులతో వాడుకోవడానికి ఋణగ్రహీత హామీ ఇస్తున్నారు.

## అధికరణం 12

**బీమా మరియు నిర్వహణ**

12.1 ఋణానికి భద్రత / పూచీని పరిరక్షించేందుకు గాను ఋణదాత నిర్దిష్ట హక్కును బీమాపత్రంలో చేరుస్తారు. ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన వెంటనే సమగ్ర విధానంలో భాగంగా ఋణగ్రహీత ప్రమాదం, అగ్నిప్రమాదం తదితర విపత్తుల వల్ల కలిగే నష్టానికి ఆస్తిని బీమా చేయిస్తారు.

సమ్మెలు, కల్లోలాలు, పౌరుశిల అలజడులు, అందోళనలు, వరదలు మరియు ఆస్తి ప్రమాదాలకు గురయ్యే ఆస్కారమున్న ప్రమాదాలు, మూడవపార్టీ బాధ్యత వంటివి ఇందులో చేరివుంటాయి. ఋణదాత ఆమోదించిన బీమా కంపెనీలో ఈ పాలసీ చేయించాలి. ఈ ఒప్పందం అమలులో వున్న కాలమంతటా బీమాపాలసీ ప్రభావకారిగా అమలులో వుండటానికి అవసరమైన ప్రీమియం తదితర మొత్తాలను నిర్ణీత గడువుకు ముందే క్రమంతప్పకుండా భీమా కంపెనీకి చెల్లించాలి. ఋణదాత కోరిన వెంటనే అలాచెల్లించిన ప్రీమియం రసీదు పత్రాలను, పాలసీలను ఋణదాత తనిఖీకి పరిశీలనకు అందజేయాలి. ప్రతిబీమా పాలసీ ఋణగ్రహీత పేరున, ఋణదాతను 'లాస్‌పేయీ' గా పేర్కొని ఆమోదం పొందినదిగా, ఋణదాత బ్యాంకర్ల పేరిట ఆమోదం పొందేదిగా వుండాలి. ఋణదాత అలా కోరినపుడు

12.2 బీమా పాలసీ నియమనిబంధనలు అనుమతించని ఏ ఇతర ప్రయోజనాలకోసం ఋణగ్రహీత ఆస్తిని వాడుకోరాదు. వాహన బీమాను చెల్లకుండా చేసే ఎలాంటి కార్యరూపాలకు, చర్యలకు పాల్పడరాదు. అందుకు అనుమతించరాదు.

